ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

TUESDAY 30TH DECMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 270 COST : 3\- KHAMMAM, TELANGANA

మంగళవారం 30 డిసెంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 270 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## వృద్ధాశ్రమంలో అగ్నిప్రమాదం.. 16మంది మృతి

జకార్తా, డిసెంబరు 29: ఇండోనేషియాలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. సులవేసీ ద్వీపంలోని ఓ వృద్ధాశ్రమంలో ఆదివారం ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో 16మంది వృద్ధులు సజీవ దహనమయ్యారు. తీవ్రంగా గాయపడ్డ ముగ్గురు వ్యక్తులు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. స్థానిక కాలమానం ప్రకారం ఆదివారం రాత్రి 8:30గంటలకు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందింది. వారు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. భారీ ఎత్తున మంటలు ఎగిసిపడటంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ అలుముకుంది. రాత్రి సమయం కావడంతో వృద్ధులంతా తమ గదుల్లో నిద్రిస్తున్నారని, మంటలు వేగంగా వ్యాపించడంతో చాలామంది అక్కడికక్కడే మృతి చెందారని అధికారులు తెలిపారు.

# అసెంబ్లీలో సరికొత్త సంప్రదాయానికి తెర లేపిన ముఖ్యమంత్రి

- బాగున్నారా..?
- ఆరోగ్యం ఎలా ఉంది?.. కేసీఆర్‌ను ఆత్మీయంగా పలకరించిన సీఎం రేవంత్
- కేసీఆర్ వద్దకెళ్లి నమస్కరించి, యోగక్షేమాలడిగిన సీఎం
- రేవంత్ రాగానే లేచి నిల్చున్న కేసీఆర్, 17 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు
- కుర్చీల్లోంచి లేవని కేటీఆర్, కౌశిక్‌రెడ్డి!
- ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సెంట్రల్‌హాల్
- మేం ప్రతి సభ్యుడినీ గౌరవిస్తాం
- ఎందుకెళ్లిపోయారో కేసీఆర్‌నే అడగండి
- మీడియాతో ఇష్టాగోష్ఠిలో సీఎం రేవంత్



హైదరాబాద్, డిసెంబరు 29 (అక్షరం న్యూస్)
తెలంగాణ శాసనసభలో అరుదైన దృశ్యం ఆవిష్కృతమైంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెండేళ్లలో ఆరుసార్లు అసెంబ్లీ సమావేశాలు జరిగాయి. తాజాగా సోమవారం శీతాకాల సమావేశాలు ప్రారంభమయ్యాయి. సభ కొలువుదీరడానికి కొద్ది నిమిషాల ముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. విపక్ష నేత కేసీఆర్‌ను ఆప్యాయంగా పలకరించారు. ఉదయం 10:29 గంటలకు మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పక్షనేత కేసీఆర్ సభలోకి వచ్చారు. ఆ తర్వాత ఒక్క నిమిషానికే సీఎం రేవంత్‌రెడ్డి సభలోకి ప్రవేశించారు. లోపలికి రాగానే ఆయన తన స్థానంలో నుంచి కేసీఆర్‌కు నమస్కరించారు. ఆయన స్పందించకపోవ డంతో రేవంత్‌రెడ్డి లేచి కేసీఆర్ దగ్గరకు వెళ్లారు. నమస్కారం చేసి.. 'ఆరోగ్యం బాగా ఉందా? ఎలా ఉన్నారు?' అని కేసీఆర్‌ను పలకరించారు. ఆ తర్వాత కరచాలనం చేసి, నమస్కరించారు. అనంతరం సీఎం తన సీటు వద్దకు

➤ మిగతా 2వ పేజిలో..



## బోగస్ ఏజెంట్ల మోసంలో పడవద్దు

**అసెంబ్లీలో మంత్రి పొన్నం సూచన**

హైదరాబాద్,డిసెంబర్29 (అక్షరం న్యూస్)
బోగస్ ఏజెంట్లను నమ్మి మోసపోవద్దని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ప్రవాసుల సమస్యలు వినేందుకు ప్రజాభవన్‌లో ప్రవాసీ ప్రజావాణి కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. గల్ఫ్ వెళ్లే కార్మికుల సమస్యలనూ పరిష్కరిస్తున్నామని చెప్పారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన సందర్భంగా గల్ఫ్‌లో ఉన్న తెలంగాణ ప్రజల ఇబ్బందులను పలువురు సభ్యులు ప్రభుత్వం దృష్టికి తీసుకురాగా.. మంత్రి పొన్నం స్పందించారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) ద్వారా విదేశాల్లో యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వడంతో నైపుణ్యాలను బట్టి ఉపాధి అవకాశాలు వస్తున్నాయన్నారు. టామ్ కామ్ ద్వారా మాత్రమే విదేశాలకు వెళ్లాలని సూచించిన ఆయన.. ఇందులో శిక్షణ తీసుకొని ఇతర దేశాల్లో ఉపాధి అవకాశాలు

➤ మిగతా 2వ పేజిలో..



## యువ ఫిల్మ్ మేకర్ల చేతుల్లో సంక్షేమ పథకాలు

- ప్రతి గడపకు చేరేలా బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్'
- అవార్డుల ప్రదానోత్సవంలో మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్,డిసెంబర్ 29 (అక్షరం న్యూస్)
ఇవాళ తెలంగాణ గర్వించదగ్గ రోజు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'ప్రజా ప్రభుత్వం' దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఒక అద్భుతమైన ప్రయోగానికి శ్రీకారం చుట్టిందని సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ ఎలా

➤ మిగతా 2వ పేజిలో..

## మంటల్లో బోగీలు

- టాటానగర్-ఎర్నాకుళం ఎక్స్‌ప్రెసలోని 2 ఏసీ కోచ్‌లు బుగ్గి.. ఒకరి మృతి
- ఎలమంచిలి రైల్వే స్టేషన్ సమీపంలో ఘటన
- బీ1లో పొగలు, వేగంగా అలుముకున్న మంటలు.. ఎం2కూ అవి విస్తరణ
- ప్రమాదాన్ని మొదట్లోనే గుర్తించి రైలు నిలిపివేత
- దీంతో తప్పిన పెనుప్రమాదం
- మృతుని బ్యాగులో 5.8 లక్షల నగదు, బంగారం
- నగదులో సగం కాలిబూడిద

➤ 2వ పేజిలో..




## ఫొటోలు మార్చి.. నకిలీ పేర్లతో ఏమార్చి..

- పాన్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, బ్యాంక్ ఖాతా..అన్నీ ఫేకే
- పోలీసు విచారణలో వెలుగులోకి 'ఐ బొమ్మ' రవి లీలలు
- ముగిసిన పోలీస్ కస్టడీ.. తిరిగి జైలుకు తరలింపు

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 29 (అక్షరం న్యూస్)
'ఐ బొమ్మ' రవి కేసులో ట్విస్ట్‌ల మీద ట్విస్ట్‌లు వెలుగులోకి వస్తున్నాయి. 12 రోజులు కస్టడీకి తీసుకున్న పోలీసులు రవిని విచారించిన క్రమంలో అనేక విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. మొన్నటి వరకు ప్రహ్లాద్ అనే స్నేహితుడి ధ్రువపత్రాలతో

➤ మిగతా 2వ పేజిలో..



## ఆరావళిపై మరింత అధ్యయనం

**నవంబరు 20 నాటి తీర్పును నిలిపేసిన సుప్రీం**

న్యూఢిల్లీ, డిసెంబరు 29: దేశంలోనే అత్యంత పురాతనమైనఆరావళి పర్వతాలకు సరికొత్త నిర్వచనం ఇస్తూ గత నవంబరు 20వ తేదీన ఇచ్చిన తన సొంత తీర్పును సుప్రీంకోర్టు నిలుపుదల చేసింది. ఆరావళి పర్వతాల ఎత్తు, శ్రేణిపై ప్రభుత్వం నియమించిన కమిటీ నివేదికలోనూ.. దానిపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులోనూ మరింత స్పష్టత అవసరమని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని సెలవు కాల ధర్మాసనం సోమవారం అభిప్రాయపడింది. ఆరావళి పర్వతాలకు ఇచ్చిన కొత్త నిర్వచనం, దాని వల్ల ఏర్పడే పర్యావరణ ప్రభావంపై మరింత లోతుగా అధ్యయనం చేసేందుకు నిపుణుల కమిటీని నియమించాలని కేంద్ర ప్రభుత్వానికి

➤ మిగతా 2వ పేజిలో..

## నెల రోజుల్లో మునిసిపల్ ఎన్నికలు?

- నేటి నుంచే వార్డుల విభజన
- 10న తుది ఓటరు జాబితా వెల్లడి • షెడ్యూల్ విడుదల చేసిన ఎస్ఈసీ

హైదరాబాద్, డిసెంబరు 29 రాష్ట్రంలో మునిసిపాలిటీ ఎన్నికల నిర్వహణకు ముందడుగు పడింది. గత ఏడాది జనవరిలోనే పురపాలక సంఘాల పదవీ కాలం ముగిసింది. అప్పటి నుంచి ఈ ఎన్నికలు ఎప్పుడు చేపడతారనే విషయమై రాజకీయ వర్గాలతో పాటు ప్రజల్లోనూ ఆసక్తి నెలకొంది. ఇటీవలే పంచాయతీ ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం(ఎస్ఈసీ) పురపాలికల ఎన్నికలు జరిపేందుకు సిద్ధమవుతోంది. జీహెచ్ఎంసీ మినహా రాష్ట్రంలోని 123 మునిసిపాలిటీల్లో ఓటరు జాబితా సిద్ధం చేయడంతో పాటు, పోలింగ్ స్టేషన్ల గుర్తింపు ప్రక్రియను చేపట్టేందుకు ఎస్ఈసీ కమిషనర్ రాణి కుముదిని సోమవారం నోటిఫికేషన్ జారీ చేశారు. రాష్ట్రంలోని 117 మున్సిపాలిటీలు, 6 మున్సిపల్ కార్పొరేషన్లలో వార్డుల వారీగా ఓటర్ల జాబితా తయారీకి షెడ్యూల్‌ను నిర్ణయించారు. దీని ప్రకారం జనవరి 10న పోలింగ్ స్టేషన్ల వారీగా తుది ఓటర్ల జాబితాను ప్రచురిస్తారు. కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీఐ) 2025 అక్టోబరు 1 నాటికి అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా రూపొందించిన ఓటరు జాబితాను ఆధారంగా చేసుకొని మునిసిపాలిటీల పరిధిలో ఓటరు జాబితాలను సిద్ధం చేయాలని కమిషనర్ ఆదేశించారు. అసెంబ్లీ నియోజకవర్గాల జాబితాలో ఉన్న ఫార్మాట్‌లోనే వార్డుల వారీగా ఫోటో ఓటర్ల జాబితాలను రూపొందించాల్సి ఉంటుందని చెప్పారు.
ఓటరు జాబితా షెడ్యూల్ ఇలా ఎస్ఈసీ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం కేంద్ర ఎన్నికల సంఘం అందించిన ఓటర్ల జాబితాలోని వివరాల ఆధారంగా మునిసిపాలిటీ, కార్పోరేషన్ల వారీగా పోలింగ్ కేంద్రాల పునర్ వ్యవస్థీకరణ, కొత్తవాటి గుర్తింపు ప్రక్రియను 30న మంగళవారం చేపడతారు. 31న బుధవారం వార్డుల వారీగా, పోలింగ్ కేంద్రాల వారీగా ఓటరు జాబితాను విభజిస్తారు.

## ఉద్యోగులకు పిఆర్సి ఏమయ్యింది

- రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కూడా దక్కడం లేదు
- హరీష్ రావు విమర్శలు



హైదరాబాద్,డిసెంబర్ 29 బీఆర్ఎస్ హయాం లో ప్రభుత్వ ఉద్యోగులకు ఇయ్యాల్సిన పీఆర్సీ గానీ, డీలు, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌కు సంబంధించిన ఒక్క రూపాయి కూడా పెండింగ్ పెట్టలేదని హరీష్ అసెంబ్లీ వేదికగా స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఉద్యోగులకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఒక్క హామిని కూడా నెరవేర్చలేదని హరీష్ అన్నారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందక చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆరోగ్య బాగాలేక ఎంతో మంది

➤ మిగతా 2వ పేజిలో..

# అసెంబ్లీలో సరికొత్త సంప్రదాయానికి తెర లేపిన ముఖ్యమంత్రి

➢ మొదటి పేజి తరువాయి

తిరిగి వెళ్లారు. రేవంత్‌రెడ్డితో పాటు మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రె డ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలు కేసీఆర్‌ను పలకరించారు. ఆయనతో కరచాలనం చేసి, ఆరోగ్యం గురించి ఆరా తీశారు. మంత్రి ?సీతక్క కూడా కేసీఆర్‌కు నమస్కారం చేశారు. ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యతో పాటు పలువురు సభ్యులు కేసీఆర్ వద్దకు వెళ్లి నమస్కారం చేశారు. కాగా, సీఎం రేవంత్ రాగానే కేసీఆర్‌తోపాటు 17 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు లేచి నిల్చున్నారు. కేటీఆర్, పాడి కౌశిక్‌రెడ్డిలు మాత్రం సీట్లలో కూర్చొనే ఉన్నారు.

### సరికొత్త సంప్రదాయం..

తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకూ పలుమార్లు శాసనసభ సమావేశాలు జరిగాయి. కొత్తగా శాసనసభ కొలువుదీరిన తర్వాత స్పీకర్‌ను ఎన్నుకుంటారు. తర్వాత శాసనసభాపక్ష నేత (సీఎం), ప్రతిపక్ష నేత కలిసి సభాపతిని తోడ్కొని వెళ్లి, కుర్చీలో కూర్చోపెట్టడం ఆనవాయితీ. అయితే తొలి దఫాలో నాలుగున్నరేళ్లు, రెండోసారి ఐదేళ్లు రాష్ట్రంలో శాసనసభ సమావేశాలు జరిగాయి. ఏ సమావేశాల్లోనూ విపక్ష నేతను ముఖ్యమంత్రే స్వయంగా వెళ్లి పలకరించడం, నమస్కరించడం జరగలేదు. తొలిసారిగా సభా సంప్రదాయాలను పక్కనపెట్టి.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాజీ సీఎం కేసీఆర్‌ను పలకరించారు. ఆయన కుర్చీ దగ్గరకే వెళ్లి నమస్కరించి మరీ యోగక్షేమాలు తెలుసుకున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి చర్య రాజకీయాల్లో సంచలనం సృష్టించింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన కొద్దిరోజులకే కేసీఆర్ ఇంట్లో జారిపడి ఆస్పత్రిలో చేరగా.. రేవంత్‌రెడ్డి ఆయన ఆరోగ్య పరిస్థితిపై నిరంతరం ఆరా తీశారు. స్వయంగా ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. ఆ తర్వాత పలు సభల్లో కేసీఆర్‌ను రాజకీయంగా విమర్శించినప్పటికీ ఆయన పట్ల పలు సందర్భాల్లో గౌరవంగానే వ్యవహరించారు. తాజాగా శాసనసభలో కేసీఆర్‌ను ఆప్యాయంగా పలకరించడం ద్వారా రేవంత్ సరికొత్త సంప్రదాయానికి తెరతీశారని, విమర్శకుల ప్రశంసలు సైతం అందుకున్నారని పలువురు వ్యాఖ్యానించారు. 2014-18 మధ్యకాలంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్, కాంగ్రెస్ పక్ష నేతగా కుందూరు జానారెడ్డిబీ 2018-23 మధ్యకాలంలో సీఎంగా కేసీఆర్, కాంగ్రెస్ పక్ష నేతగా భట్టి విక్రమార్క ఉన్నారు. 2014-18 మధ్యకాలంలో కె.జానారెడ్డిని కేసీఆర్ పలు సందర్భాల్లో ఆప్యాయంగా 'పెద్దలు జానారెడ్డి' అని పలుమార్లు ప్రస్తావించారు తప్ప.. సభలో ఆయన దగ్గరికి వెళ్లి ఎన్నడూ కరచాలనం చేయలేదు. ఇక 2018-23 మధ్య కాంగ్రెస్ నుంచి 19 మంది శాసనసభ్యులు గెలవగా.. విపక్ష నేతగా భట్టి ఎంపికయ్యారు. అయితే, అప్పట్లో 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బీఆర్ఎసలో చేర్చుకోవడంతో భట్టికి విపక్ష నేత హోదా లేకుండా చేయడానికి ప్రయత్నాలు జరిగాయన్న విమర్శలు కూడా వచ్చాయి. ఇక కేసీఆర్ ఏ రోజూ భట్టిని సభలో కలిసి, అభినందించిన దాఖలాల్లేవు. సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి విపక్ష నేత వద్దకు వెళ్లడం ద్వారా శాసనసభలో సరికొత్త సంప్రదాయానికి తెరలేపారు.

### రెండేళ్లలో రెండుసార్లే..

గత ఎన్నికల్లో గజ్వేల్ నుంచి ఎన్నికైన కేసీఆర్.. తొలిసారి ప్రమాణ స్వీకారం చేయడానికి అసెంబ్లీకి వచ్చారు.ఆ తర్వాత బడ్జెట్ ప్రవేశపెట్టడానికి ముందు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగ కార్యక్రమానికి హాజరై, వెంటనే వెళ్లిపోయారు. అనంతరం సాధారణ సమావేశాలకు ఆయన హాజరవడం ఇదే తొలిసారి. ఇప్పుడు కూడా కేవలం కొద్ది నిమిషాలే కూర్చొని, వెళ్లిపోవడం గమనార్హం.

### సారొచ్చారు.. వెళ్లారు..!

### కేసీఆర్ సభలో ఉన్నది 7 నిమిషాలే

శాసనసభ సమావేశాలకు మాజీ సీఎం కేసీఆర్ హాజరవుతారా? లేదా? అని సర్వత్రా చర్చ జరిగింది. ఆ చర్చకు తెర దించుతూ బీఆర్ఎస్ అధినేత సోమవారం శాసనసభకు వచ్చారు. ఇటీవల జరిగిన బీఆర్ఎస్ శాసనసభాపక్ష సమావేశం అనంతరం కేసీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. 'ఇప్పటిదాకా ఒక లెక్క.. ఇప్పటి నుంచి మరో లెక్క. ప్రభుత్వాన్ని నిలదీస్తా' అని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన సభలో ఉండి, ప్రభుత్వాన్ని నిలదీస్తారని అంతా భావించారు. కానీ, అలాంటిదేం జరగలేదు. కేసీఆర్ ఉదయం 10.29 గంటలకు సభలోకి వచ్చారు. శాసనసభ సమావేశం ప్రారంభమవగానే పలు పేపర్లను ప్రవేశపెట్టినట్లు ప్రకటించిన స్పీకర్.. మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, కొండా లక్ష్మారెడ్డిల సంతాప తీర్మానంపై మాట్లాడుతుండగానే 10:36 గంటలకు కేసీఆర్ బయటకు వెళ్లిపోయారు. ఆయన కేవలం ఏడు నిమిషాలే సభలో ఉండడం గమనార్హం. ఇక సంతాప తీర్మానం అనంతరం మాజీ సభ్యులకు శ్రద్ధాంజలి ఘటించి, రెండు నిమిషాల పాటు సభ మౌనం పాటించింది. దివంగత సభ్యులకు నివాళులర్పించిన అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి 10:40 గంటలకు సభ నుంచి వెళ్లిపోయారు. సీఎం కంటే నాలుగు నిమిషాలు ముందే కేసీఆర్ వెళ్లిపోవడం గమనార్హం.

### ఎందుకు వెళ్లిపోయారో కేసీఆర్‌నే అడగండి: సీఎం

శాసనసభ నుంచి బీఆర్ఎస్ పక్ష నేత కేసీఆర్ వెంటనే ఎందుకు వెళ్లిపోయారో ఆయన్నే అడగాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. సభలో విపక్ష నేతను పలకరించడంపై అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. శాసనసభ, మండలికి కలిపి అసెంబ్లీ లాబీలో సెంట్రల్ హాల్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సెంట్రల్ హాల్ ఏర్పాటు గురించి అధికారులు సీఎం రేవంత్‌రెడ్డికి మ్యాప్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా సీఎం వారికి పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. అసెంబ్లీలో కేసీఆర్‌ను కలిసి పలకరించడాన్ని ప్రస్తావించిన విలేకరులు.. మాజీ సీఎం సభ నుంచి వెంటనే ఎందుకు వెళ్లిపోయారని ప్రశ్నించారు. అది ఆయన్నే అడగాలని సీఎం రేవంత్ సూచించారు. ఇద్దరూ ఏం మాట్లాడుకున్నారని అడగ్గా.. 'మేం మాట్లాడుకున్నది మీకెలా చెబుతాం?' అని ముఖ్యమంత్రి అన్నారు. కేసీఆర్‌ను కలవడం ఇదే మొదటిసారి కాదని, గతంలో ఆస్పత్రిలో కూడా కలిశానని చెప్పారు. కాగా, పార్లమెంటు మాదిరిగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కలిపి అసెంబ్లీ లాబీలో సెంట్రల్ హాల్‌ను ఏర్పాటు చేస్తున్నామని రేవంత్ తెలిపారు. ఇందులోకి ఎమ్మెల్యేలు, మంత్రులందరికీ ప్రవేశం ఉంటుందని చెప్పారు. తాము ప్రతి సభ్యుడినీ గౌరవిస్తామన్నారు.

## అమెరికాలో రోడ్డు ప్రమాదం

### గార్లకు చెందిన ఇద్దరు యువతుల దుర్మరణం

మహబూబాబాద్,డిసెంబర్29 (అక్షరం న్యూస్)

అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదం రెండు కుటుంబాల్లో విషాదం నింపింది. ఘాట్‌రోడ్డులో జరిగిన కారు ప్రమాదంలోఇద్దరు యువతులు దుర్మరణం చెందారు. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లా గార్లకు చెందిన పులఖండం మేఘనారాణి (25), ముల్కనూరుకు చెందిన కడియాల భావన (24) మూడేళ్ల క్రితం అమెరికావెళ్లారు. అక్కడ ఎమ్మెస్ పూర్తిచేసి ప్రస్తుతం ఉద్యోగాన్వేషణలో ఉన్నారు. మేఘన, భావన సహా మొత్తం 8 మంది స్నేహితులు రెండు కార్లలో కాలిఫోర్నియాలో టూర్‌కి బయల్దేరారు. ఈ క్రమంలో అలబామా హిల్స్ రోడ్డులో మలుపు వద్ద మేఘన, భావన ప్రయాణిస్తున్న కారు లోయలో పడింది. దీంతో వారిద్దరూ మృతిచెందారు. అమెరికా కాలమానం ప్రకారం ఆదివారం సాయంత్రం 4 గంటలకు ఈ ప్రమాదం చోటుచేసుకుంది. యువతుల మృతితో వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.

## ఆరావళిపై మరింత అధ్యయనం

➢ మొదటి పేజి తరువాయి

సూచించింది. తదుపరి విచారణను వచ్చే ఏడాది జనవరి 21వ తేదీకి వాయిదా వేసింది. గుజరాత్, హరియాణా, రాజస్థాన్, ఢిల్లీలో విస్తరించిన ఆరావళి పర్వతాల్లో మైనింగ్‌కు అనుమతులు ఇచ్చే అంశంపై స్పష్టత కోసం కేంద్రం గతంలో ఉన్నతాధికారులతో ఓ కమిటీని వేసిన విషయం తెలిసిందే. ఆ కమిటీ తన నివేదికలో ఆరావళిలో 100 మీటర్ల కంటే ఎత్తులో ఉన్నవాటిని మాత్రమే 'కొండలు' అని నిర్వచనం ఇచ్చింది. 500 మీటర్ల పరిధిలో ఇలాంటి కొండలు రెండు.. అంతకంటే ఎక్కువ ఉంటేనే దానిని 'ఆరావళి పర్వత శ్రేణి' అని పిలవాలని సూచించింది. 100 మీటర్లకంటే తక్కువ ఎత్తులో ఉన్న గుట్టల్లో మైనింగ్‌కు అనుమతి ఇచ్చుకోవచ్చని తెలిపింది. ఈ కమిటీ నివేదికకు సుప్రీంకోర్టు ఆమోదం తెలపటంతో పర్యావరణ వేత్తలు, ప్రతిపక్ష పార్టీలు తీవ్ర ఆందోళన వ్యక్తంచేశాయి. ఈ నిర్వచనం వల్ల ఆరావళి పర్వతాల్లో విచ్చలవిడిగా మైనింగ్‌కు అనుమతులు ఇచ్చే ప్రమాదం ఉందని విమర్శలు వచ్చాయి. దీంతో ఈ అంశాన్ని సుమోటో కేసుగా స్వీకరించిన సుప్రీంకోర్టు.. తన ఆదేశాలను తానే నిలిపివేసింది.

## ఉద్యోగులకు పిఆర్సి ఏమయ్యింది

➢ మొదటి పేజి తరువాయి

చనిపోయారని మాజీ మంత్రి గుర్తు చేశారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇప్పించమని కోర్టుకు వెళ్లినా ఈ సర్కారారు వారిపట్ల కనికరం చూపించలేదన్నారు. ఉద్యోగులు ప్రభుత్వానికి రథ చక్రాల్లాంటివారు, వారు సంతోషంగా ఉంటేనే ప్రభుత్వం నుంచి ప్రజలకు అందాల్సిన సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు సజావుగా సాగే అవకాశముంటుందని హరీష్ అన్నారు. కానీ.. ఇవాళ ఈ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు వాళ్లకు రావలిసిన బెనిఫిట్స్ రాక నానా ఇబ్బందులు పడుతున్నారు. తీవ్రమైన మనోవేదనకు గురవుతున్నారు. ఇవాళ రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు దేశంలో ఎక్కడాలేని విధంగా ఆరు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయినా ఉద్యోగుకలకు పీఆర్సీ ఇవ్వలేదు. గతంలో కేసీఆర్ హయాంలో ఒకసారి 39, మరోసారి 43 శాతం పీఆర్సీ ఇచ్చిన విషయాన్ని హరీష్‌రావు అసెంబ్లీ వేదికగా గుర్తుచేశారు. అదేవిధంగా ఉద్యోగులకు ఈహెచ్‌ఎస్ (ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్)ను కూడా అమలు చేయాలని, ఉద్యోగులకు జీపీఎఫ్ తదితర బకాయిలన్నీ కూడా తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు ఆయన అన్నారు. అంతేకాక, ఇవాళ రిటైరయిన ఉద్యోగులు తమకు రావలిసిన బెనిఫిట్స్ అందక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, డబ్బులు లేక సరైన వైద్యం అందక దాదాపు 39 మంది రిటైర్డ్ ఉద్యోగులు ప్రాణాలు కోల్పోయారని వెల్లడించారు. బీఆర్ఎస్ హయాంలో సుమారు 15వేల మంది ఉద్యోగులు రిటైరైతే వారందరికీ అందాల్సిన బెనిఫిట్స్ ఒక్క రూపాయి కూడా పెండింగ్ పెట్టకుండా ఇచ్చామని హరీష్ తెలిపారు. అదేవిధంగా సీపీఎస్ పెన్షన్ స్కీమ్‌ను ఓపీఎస్‌గా మారుస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా హామి ఇచ్చిందని, అది ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదని, ఎప్పటిలోగా ఓల్డ్‌పెన్షన్ స్కీమును అమలు చేస్తారో చెప్పాలని హరీష్ అడిగారు. గత రెండేళ్లుగా సీపీఎస్ కింద రాష్ట్రప్రభుత్వం కట్టాల్సిన కాంట్రీబ్యూషన్ డబ్బులు కూడా కట్టకుండా వాటిని దారి మళ్లిస్తున్నారని, సీపీఎస్ కట్టకుండా, ఓపీఎస్ అమలు చేయకపోవడంతో రెండు లక్షల మంది సీపీఎస్ ఉద్యోగుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, దయచేసి సీపీఎస్ కాంట్రిబ్యూషన్ కట్టమని, ఓపీఎస్‌ను త్వరగా అమలు చేయాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు హరీష్ అన్నారు.

## ఫొటోలు మార్చి.. నకిలీ పేర్లతో ఏమార్చి..

➢ మొదటి పేజి తరువాయి

పాన్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ పొందినట్లు చెప్పిన రవి.. తీరా ప్రహ్లాద్‌ను విచారణకు పిలిచినప్పుడు మాత్రం మౌనంగా ఉన్నారు. ప్రహ్లాద్‌ను రవి గురించి అడగగా.. అతను ఎవరో కూడా తనకు తెలియదని చెప్పినట్లు సమాచారం. తన ధ్రువ పత్రాలతో డ్రైవింగ్ లైసెన్స్, పాన్‌కార్డు రవి ఎలా తీసుకున్నారో తెలియదని చెప్పినట్లు తెలిసింది. ప్రహ్లాద్ జిరాక్స్ పత్రాలు తస్కరించిన రవి..తానే ప్రహ్లాద్‌లా ఫొటోను మాత్రమే మార్చి మీడియేటర్‌ల సహకారంతో పాన్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ పొందినట్లు పోలీసులు గుర్తించినట్లుగా తెలిసింది.

### బ్యాంకు ఖాతాలూ అంతే..

రవి వినియోగించిన బ్యాంకు ఖాతాను పరిశీలించగా.. అంజయ్య అనే పేరుతో అది ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అయితే, రవి ఎవరో అంజయ్యకు తెలియదని పోలీసులు గుర్తించినట్లు తెలిసింది. అతని ధ్రువ పత్రాలు కూడా రవి ఏదో మార్గంలో తస్కరించి ఫొటోను మార్చి బ్యాంకు అధికారులను ఏమార్చి బ్యాంకు ఖాతా తీసుకుని ఉంటారని పోలీసు వర్గాలు అనుమానిస్తున్నాయి. ఇదిలా ఉండగా, ప్రసాద్ అనే వ్యక్తి పేరు, ధ్రువ పత్రాలతో మరికొన్ని మోసాలకు పాల్పడినట్లు సైబర్ క్రైమ్ పోలీసులు గుర్తించినట్లు తెలిసింది. సోమవారం కస్టడీ ముగియడంతో రవికి మరోసారి ఉస్మానియా ఆస్పత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. మేజిస్ట్రేట్ రిమాండ్ విధించడంతో చంచల్‌గూడ జైలుకు తరలించారు.

## మంటల్లో బోగీలు

ఎలమంచిలి, సామర్లకోట, డిసెంబరు 29(అక్షరం న్యూస్)

విశాఖ జిల్లా దువ్వాడ మీదుగా ఎర్నాకుళం వెళ్లే టాటానగర్-ఎర్నాకుళం ఎక్స్‌ప్రెస్ ఆదివారం అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో మంటల్లో చిక్కుకుంది. ఈ ఘటనలో రెండు ఏసీ బోగీలు పూర్తిగా కాలిపోగా, ఒకరు సజీవ దహనమయ్యారు. ఆ బోగీల లోపలి భాగంలో ఇనుప ఊచలు మాత్రమే కనిపిస్తున్నాయి. అయితే ప్రమాదాన్ని వెంటనే గుర్తించి రైలును నిలిపివేయడంతో పెను ప్రమాదం తప్పింది. రైలు మరో ఐదు నిమిషాల్లో అనకాపల్లి జిల్లా ఎలమంచిలి స్టేషన్‌కు చేరుకుంటుందనగా, బీ1 కోచ్‌లో మంటలు రేగాయి. అవి వేగంగా ఎం2 కోచ్‌కు వ్యాపించాయి. అయితే, పొగలు కమ్ముకోవడాన్ని గుర్తించిన లోకో పైలట్లు రైలును ఎలమంచిలి రైల్వే స్టేషన్‌లోనిలిపివేశారు. అప్పటికే అప్రమత్తమైన ప్రయాణికులంతా రైలు ఆగిన వెంటనే బోగీల నుంచి సురక్షితంగా బయటపడ్డారు. ఎలమంచిలికి ముందు 5 కిమీ దూరంలో బీ1 కోచ్ బ్రేకులు పట్టేయడంతో (బ్రేక్ బైండింగ్) తొలుత పొగ వచ్చిందని, తర్వాత మంటలు చెలరేగాయని ప్రయాణికులు తెలిపినట్టు అధికారులు చెబుతున్నారు. బీ1 కోచ్‌లో 76 మంది, ఎం2 కోచ్‌లో 82 మంది ప్రయాణం చేస్తున్నారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే ఎలమంచిలి, అనకాపల్లి కేంద్రాల నుంచి 4 అగ్నిమాపక శకటాలు రైల్వే స్టేషన్‌కు చేరుకున్నాయి. మూడున్నర గంటలు శ్రమించి మంటలను అదుపు చేశాయి. ప్రమాదం జరిగిన రెండు బోగీల్లోనూ సామగ్రి చెల్లాచెదురుగా పడ్డాయి.

### రైళ్ల రాకపోకలకు అంతరాయం

ఈ ప్రమాదంతో రైళ్లరాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అటు విశాఖ నుంచి ఇటు విజయవాడ నుంచి సామర్లకోటకు చేరాల్సిన పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లు గంటలు ఆలస్యంగా చేరుకున్నాయి. పూరీ-తిరుపతి ఎక్స్‌ప్రెస్, హౌరా-హైదరాబాద్ ఈస్ట్ కోస్ట్ ఎక్స్‌ప్రెస్, విశాఖ-లింగంపల్లి ఎక్స్‌ప్రెస్ రెండున్నర గంటలు ఆలస్యంగా ప్రయాణించాయి. ప్రయాణికులకు రైళ్ల సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలియజెప్పేందుకు సామర్లకోట స్టేషన్‌లో హెల్ప్‌లైన్ ఏర్పాటుచేశారు. రైల్వే శాఖ డీఐజీ సత్యయేసుబాబు, అనకాపల్లి ఎస్పీ తుహిన్‌సిన్హా, రైల్వే ఎస్పీ షణ్ముఖ వడివేలు, అనకాపల్లి కలెక్టరు విజయ కృష్ణన్, రైల్వే సాంకేతిక సిబ్బంది, విద్యుత్ తదితర విభాగాల అధికారులు వచ్చి పరిస్థితిని సమీక్షించారు. సౌత్ సెంట్రల్ రైల్వే డీఆర్ఎం మోహిత్ సోనంక్య, సీఆర్ఎస్ చైర్మన్ మాధవి ఘటనా స్థలం వద్దనే ఉండి సహాయ చర్యలు పర్యవేక్షించారు. దెబ్బతిన్న రెండు బోగీలను కట్ చేసి, మిగిలిన బోగీలతో రైలును సామర్లకోట రైల్వేస్టేషన్‌కు సోమవారం ఉదయం 9గంటలకు తీసుకొచ్చారు. ఆ రెండు బోగీల్లోని 158 మందిని ప్రయాణికులను ఆర్టీసీ బస్సుల్లో సామర్లకోట తరలించారు. అక్కడ ఎర్నాకుళం ఎక్స్‌ప్రెస్‌కు రెండు బోగీలను కొత్తగా తగిలించి.. వారిని ఎక్కించారు. వారిని తీసుకుని ఉదయం 11 గంటలకు సామర్లకోట నుంచి రైలు తిరిగి బయలుదేరింది.

### ఏమిటీ బ్రేక్ బైండింగ్?

రైలు వేగం తగ్గించాలన్నా, ఆపాలన్నా లోకోపైలట్ బ్రేకు వేసినప్పుడు అది ప్రతి కోచ్ కింద ఉన్న అన్ని చక్రాలనూ ఆపుతుంది. ఆ క్రమంలో ఒక్కోసారి బ్రేక్‌పై బుష్ సరిగ్గా అప్లయ్ కాకపోతే రాపిడి ఏర్పడి పొగ వస్తుంది. బ్రేక్ రిలీజ్ చేసిన తర్వాత ఒక్కోసారి బుష్ చక్రం నుంచి వెనక్కి రాకుండా అతుక్కుని ఉండిపోతుంది. అది గమనించకుండా రైలును ముందుకు నడిపితే రాపిడి మరింత పెరిగి మంటలు వస్తాయి. అది ఎక్కువగా ఉంటే యాక్సిల్ బాక్స్‌లో ఉండే గ్రీజ్ కాలిపోతుంది. దీనినే రైల్వే పరిభాషలో 'బ్రేక్ బైండింగ్' అని అంటారు. ఇలా తరచూ జరుగుతూనే ఉంటుంది. కాకపోతే మంటలు ఏర్పడి కోచ్‌లు కాలిపోయే స్థాయిలో ప్రమాదం జరగడం చాలా అరుదు.

## యువ ఫిల్మ్ మేకర్ల చేతుల్లో సంక్షేమ పథకాలు

➢ మొదటి పేజి తరువాయి

చేరుతున్నాయో ప్రపంచానికి చాటిచెప్పే బాధ్యతను మన యువ ఫిల్మ్ మేకర్ల చేతుల్లో పెట్టాం అన్నారు.తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నిర్వహించిన ఈ 'బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్' కేవలం ఒక పోటీ మాత్రమే కాదు.. ఇది మన యువత మేధస్సుకు, సృజనాత్మకతకు ఒక గొప్ప వేదికన్నారు. రాష్ట్రం నలుమూలల నుండి, ముఖ్యంగా మారుమూల గ్రామాల నుండి వచ్చిన ఎంట్రీలను చూస్తుంటే నాకు చాలా సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్' అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం సోమవారం రవీంద్ర భారతిలో అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి... రాష్ట్ర టూరిజం, కల్చరర్,ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై విజేతలను ప్రకటించి,అవార్డులు ప్రదానం చేశారు. మొదటి బహుమతి 3లక్షలు,రెండో బహుమతి 2లక్షలు,మూడో బహుమతి 1లక్ష.. షార్ట్ ఫిల్మ్,బతుకమ్మ వీడియో విభాగాలకు వేరు వేరుగా నగదు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ మీరంతా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య ఒక చైతన్యవంతమైన వారధిలా నిలిచారు. పల్లెల్లో ఉన్న అపారమైన ప్రతిభను ఈ వేదిక ద్వారా ప్రపంచానికి పరిచయం చేయడం సినిమాటోగ్రఫీ మంత్రిగా నాకు ఎంతో గర్వకారణం. ఈ పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్క యంగ్ ఫిల్మ్ మేకర్ కు నా హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నాను. గెలుపొందిన విజేతలకు నా ప్రత్యేక శుభాకాంక్షలు. మీ ప్రయాణం ఇక్కడితో ఆగిపోకూడదు.. తెలంగాణ భవిష్యత్తును మీ కళాత్మక దృష్టితో మరింత గొప్పగా తీర్చిదిద్దాలని కోరుకుంటున్నానని మంత్రి పేర్కొన్నారు. తాను గతంలో దిల్ రాజు నిర్మించిన బలగం సినిమా చూసాను.. ఇటీవల వచ్చిన 'దండోరా' సినిమా చూసాను..సమాజానికి మంచి మెసేజ్ ఇచ్చేలా,హృదయానికి దగ్గరయ్యే విధంగా ఉన్నాయి అని అన్నారు. అదేవిధంగా తెలంగాణలో సినిమాలు తీసుకోవడానికి లోకేషన్స్ పరంగా కూడా టూరిజం డెవలప్మెంట్ చేస్తున్నామని, దక్షిణకాశీగా పేరుగాంచిన శ్రీశైలం మల్లన్న దర్శనానికి ఘాట్ రోడ్డు,అటవీ మార్గాన వెళ్లే బాధలు తప్పించేందుకు 8వేల కోట్లతో మన్ననూర్ - శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తున్నాం. ఇది సినిమా, షార్ట్ ఫిలిమ్స్ కు మంచి లొకేషన్ అవుతుంది' అని అన్నారు. కార్యక్రమంలో ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు, :ఎఫ్‌డిసి ఛైర్మన్ సీహెచ్.ప్రియాంక,దర్శకులు హరీష్ శంకర్,తనికెళ్ళ భరణి,దశరథ్,రాహుల్ సిప్లిగంజ్,అశోక్ కుమార్,శ్రీలక్ష్మి,పీ.జీ. వింధా,మంగ్లీ,సంగీత దర్శకుడు చరణ్ అర్జున్ తోపాటు పెద్ద సంఖ్యలో యువ దర్శకులు, కళాకారులు, సినీ ప్రముఖులు, అధికారులు పాల్గొన్నారు.

## బోగస్ ఏజెంట్ల మోసంలో పడవద్దు

➢ మొదటి పేజి తరువాయి

పెంచుకోవాలని నిరుద్యోగ యువతకు విజ్ఞప్తి చేశారు. నైపుణ్యం కలిగిన యువతకు గల్ఫ్‌తో పాటు ఇతర దేశాల్లో ఉద్యోగావకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం టామ్‌కామ్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. గల్ఫ్ బాధితుల కోసం తెలంగాణలో ప్రత్యేక మంత్రిత్వశాఖ ఉంటే బావుంటుందని భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సూచించారు. అక్కడ కార్మికులు దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. శాసనసభ జీరో అవర్‌లో ఆయన మాట్లాడారు. మన ఊరు-మన బడికి నిధులు రావడం లేదన్నారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు ఇప్పటివరకు నెరవేర్చలేదని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. జీహెచ్ఎంసీ పునర్విభజనలో కొన్ని డివిజన్లలో ఓటర్ల శాతంలో హెచ్చుతగ్గులు ఉన్నాయని.. వాటిపై ప్రభుత్వం పునఃపరిశీలన చేయాలన్నారు.

## నాగమ్మ దశదిన కర్మలో పాల్గొన్న బీపీ నాయక్..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 29/వైరా (అక్షరం న్యూస్)

బోనకల్: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ యువ నాయకుడు బీపీ నాయక్ తన స్నేహితుడు భూతాల శివ నాయనమ్మ దివంగత భూతాల నాగమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన దివంగత నాగమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.దివంగత నాగమ్మ కుమారులు రాజు మరియు వారి కుటుంబ సభ్యులను బీపీ నాయక్ పరామర్శించి, ఈ బాధాకర సమయంలో ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల యువజన నాయకుడు గుగులోతు ధనుష్, మనవడు శివ భూతాల మరియు ఇతర కుటుంబ సభ్యులు కూడా పాల్గొన్నారు.దివంగత భూతాల నాగమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## పెద్దమ్మతల్లి గుడి చైర్మన్ బాలినేనిని పరామర్శించిన తుంబూరు దయాకర్ రెడ్డి




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 29 (అక్షరం న్యూస్)

ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కిమ్స్ ఆసుపత్రిలో కాలుకు శస్త్ర చికిత్స చేయించుకున్న పెద్దమ్మతల్లి గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరావు ను సోమవారం రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డ్ ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జి తుంబూరుదయాకర్ రెడ్డి పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరు, ప్రస్తుత ఆరోగ్య స్థితిగతులపై అడిగి తెలుసుకొని ధైర్యం చెప్పి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## మండల కేంద్రాల్లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులను అప్ గ్రేడ్ చేయండి...

- ఎమ్మెల్యే రాందాస్ నాయక్




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 29 వైరా ( అక్షరం న్యూస్)

తెలంగాణ శాసనసభ శీతాకాల అసెంబ్లీ సమావేశాలలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ పలు అంశాలపై అసెంబ్లీలో ప్రస్తావించారు. ముఖ్యంగా కారేపల్లి మండలంలో 41 గ్రామపంచాయతీలు ఉన్న అతిపెద్ద మండలమని మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని ముప్పై పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయాలని అలాగే ఏన్కూర్ జూలూరుపాడు మండలాలలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులను సైతం 30 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయాలని గతంలోనే ఈ సమస్యపై సంబంధిత శాఖ మంత్రి ద ృష్టికి తీసుకెళ్లాలని ఎలాగైనా అనుమతి ఇప్పించాలని ఆయన కోరారు. అలాగే నియోజకవర్గ మండల కేంద్రమైన వైరాలో డయాలసిస్ సెంటర్ అవసరం ఉందని దానికి కూడా అనుమతులకు మంజూరు చేయాలని ఆయన స్పీకర్ ద్వారా సంబంధిత ఆరోగ్య శాఖ మంత్రి కి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ విన్నవించారు దీంతో త్వరలోనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

## జీవాలు వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్త తీసుకోవాలి

- అన్నం స్వప్న బ్రహ్మారెడ్డి



జఫర్ గడ్,డిసెంబర్29, అక్షరం న్యూస్:

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జీవాలకు ఉచిత నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమంలో భాగంగా సోమవారం తమ్మడపల్లి జి గ్రామంలో స్థానిక సర్పంచ్ అన్నం స్వప్న బ్రహ్మారెడ్డి నట్టల మందు పంపిణి కార్యక్రమాన్ని ప్రాంభించారు.తదుపరి వారు మాట్లాడుతూ జీవాలను వ్యాధులు రాకుండా కాపాడుకోవాలని సూచించారు.అలాగే వ్యాధులు రాకముందే గుర్తించి చికిత్స చేయాలన్నారు.అదే విధంగా గొర్రెల మేకల పెంపకం దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అంతే కాకుండా సరైన సమయంలో జీవాలకు మందులు అందించాలని పశు వైద్య సిబ్బందిని కోరడం జరిగింది.అదే విధంగా జిల్లా పశు వైద్య అధికారితో మాట్లాడి ప్రత్యేక చొరవ తీసుకొని జఫర్గడ్ మండలానికి,తమ్మడపల్లి జి గ్రామానికి సరైన సమయంలో మందులు ఇచ్చేలా,వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేటట్లు చూస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముక్కెర గంగరాజు, మాజీ సర్పంచ్ అన్నెపు పద్మ అశోక్,వార్డు సభ్యులు ఎండి అంకుస్,దిడ్డి ఉషరాజ్ కుమార్, కూరపాటి విజయ్, గాదె మౌనిక అంబేద్కర్, మందపూరీ వాణినవీన్, మునిగే ఎల్లస్వామి,నక్క అజయ్ సొన్నాయిల నాగరాజు,పశు వైద్య సిబ్బందిని నరేష్, గోపాల మిత్ర చిలువేరు నగేష్,గొర్రెల మేకల పెంపకం దారులు, పార్టీ శ్రేణులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం... ఇద్దరు మృతి..

- గాయపడిన ముగ్గురుని ఆసుపత్రికి
- తరలించిన తల్లాడ పోలీసులు..



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 29 /తల్లాడ (అక్షరం న్యూస్)

తెల్లవారుజామున 5:30 గంటల సమయములో తల్లాడ మండలం, మిట్టపల్లి సమీపంలోని శంకర్ డాబా వద్ద కల్లూరు నుండి తల్లాడ వైపు వస్తున్న కారు తల్లాడ నుండి కల్లూరు వైపు వెళ్తున్న లారీ డీ కొన్న ప్రమాదంలో ఇద్దరు అక్కడికి అక్కడే మ ృతి చెందారు. సమాచారం తెలుసుకున్న స్థానిక తల్లాడ ఎస్సై (2) వెంకటేష్, పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకొని గాయపడిన మరో ముగ్గురిని చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ లో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కారులో చనిపోయి ఇరుక్కుపోయిన మ ృతదేహాలను బయటకు తీసి పోస్టుమార్టం మొత్తం మార్చురీ తరలించారు. కారులో ఉన్న వ్యక్తులు పూరి జగన్నాథ యాత్ర చేసుకొని వస్తునట్లు సమాచారం.. కారులో చనిపోయిన వ్యక్తుల వివరాలు: 1)చిల్లర బాలక ృష? (కార్ డ్రైవర్)2) రాయల అనిల్ వీరి స్వగ్రామం జాఫర్ గాడ్ జనగాం గా గుర్తించారు.ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తులు అజయ్, కొల్లిపాక క్రాంతి, గట్టు రాకేష్. ఈ ముగ్గురి స్వగ్రామం స్టేషన్ ఘన్పూర్ ఉప్పుగల్లు గ్రామానికి చెందిన వారుగా గుర్తించారు.

## వెలుగు రిపోర్టర్‌ను పరామర్శించిన ఐబి ఎస్ఈ మంగళంపూడి వెంకటేశ్వర్లు..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ (29 తల్లాడ అక్షరం న్యూస్)

కూసుమంచి:హైదరాబాదులో నిమ్స్ ఆస్పత్రి నందు ఇటీవల కాలుకు సంబంధించిన శస్త్ర చికిత్స పూర్తి చేసుకొని కూసుమంచి మండల కేంద్రంలో తమ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వెలుగు దినపత్రిక విలేఖరి అంతోటి రామును ఇరిగేషన్ శాఖ ఎస్సీ మంగళంపూడి వెంకటేశ్వర్లు ,డిప్యూటీ ఎస్సీ వెంకట్రావు ఆదివారం పరామర్శించారు.వారు త్వరగా కోలుకుని యధావిధిగా తన వ ృత్తిలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు.

## పేదలకు గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు బ్లాంకెట్ల పంపిణీ..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 29( అక్షరం న్యూస్)

కూసుమంచి లోని గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు మరియు గ్రామంలోని నిరుపేదలు, అనారోగ్యంతో బాధపడుతున్నటువంటి పేదలకు కూసుమంచిలోని గ్లోబల్, రెయిన్బో స్కూల్ జె.వి.ఆర్ కళాశాల ఆధ్వర్యంలో స్వర్గీయ ఎండి రషీద్ అహ్మద్ జ్ఞాపకార్థం సోమవారం బ్లాంకెట్లను పంపిణీ. గ్రామపంచాయతీ కార్మికులకు గ్లోజులు, మాస్కు లను అందించారు.ఈ కార్యక్రమంలో కూసుమంచి సర్పంచ్ కొండ క ృష?వేణి ,రషీద్ అహ్మద్ సతీమణి షాహిదా బేగం , కూతురు నాజియా, గ్రామపంచాయతీ కార్యదర్శి రాళ్లబండి నీరజ , గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## తల్లాడలో ఘనంగా ఇరుముడి కార్యక్రమం



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 29 /తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడలో శ్రీక ృష? మందిరంలో ఘనంగా

ఇరుముడి కార్యక్రమం జరిగినది. గురు స్వామి తనుగుల.మణికంఠ శర్మ ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెరిక. నాగేశ్వరరావు (చిన్నబ్బాయి) గాదె. నరసింహారావు, గుడుపల్లి. పుల్లయ్య ,సీతారామిరెడ్డి తదితరులు ఇరుముడి కట్టించుకుని శబరిమలై యాత్రకు బయలుదేరి వెళ్ళినారు. తదనంతరం గ్రామీణ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఉపాధి హామీ పనులు ప్రారంభించిన సర్పంచ్ - ఏర్పుల సునీత -కుమారస్వామి



మహబూబాబాద్ /కేసముద్రం /డిసెంబర్ 29/అక్షరం న్యూస్ :-

కేసముద్రం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను గ్రామ సర్పంచ్ ఏర్పుల సునీత కుమారస్వామి ప్రారంభించారు.సర్పంచ్ సునీత కుమారస్వామి మాట్లాడుతూ నిరుపేదలకు అండగా నిలబడే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పని ఉప ఉప్పరపల్లి గ్రామంలో ఎక్కువ కూలీలు ఉన్నందున ఎక్కువ పనులు కల్పించాలని అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆవుల ఐలయ్య వార్డు సభ్యులు జనీగల అనిల్ కుమార్, జీజుల వరలక్ష్మి, రాజబోయిన శ్రీను,బోనగరి జ్యోతి, కుండే కుమారస్వామి, కంచ రాజ్ కుమార్, తండ సంపత్ కుమార్, సుదగాని మమత, బండారు ప్రియాంక, మంద ప్రవీణ్, మరియు ఫీల్డ్ అసిస్టెంట్ మంచాల కుమార్ పాల్గొన్నారు.

## యూరియా కోసం తల్లాడలో రైతులు ఆందోళన...

- వ్యవసాయ అధికారి తాజుద్దీన్ హామీతో శాంతించిన అన్నదాతలు..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 29/ తల్లాడ (అక్షరం న్యూస్)

రబీ సీజన్ కు యూరియా కావాల్సిన అన్నదాతలు సోమవారం తల్లాడ వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం ఎదుట సోమవారం ఆందోళన నిర్వహించారు. యూరియా లేక పంటలు సాగు చేయలేకపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నుండి ఎటువంటి హామీ ఇవ్వకపోవడంతో అన్నదాతలు తల్లాడలోని ప్రధాన రహదారి వద్ద రాస్తారోకో చేపట్టారు. యూరియా లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని, పంటలు చేతికొచ్చే పరిస్థితి లేదని తక్షణమే యూరియాను తెప్పించాలని డిమాండ్ చేశారు. దీంతో భారీగా ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న తల్లాడ వ్యవసాయ అధికారి ఎండి తాజు ద్దీన్ ఉన్నతాధికారులతో మాట్లాడి యూరియాను రైతులందరికీ అందే విధంగా తెప్పిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన రాస్తారోకోను విరమించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండలానికి చెందిన రైతులు పాల్గొన్నారు.



# వనాలకుంట తండాకు స్వచ్ఛజల శుభారంభం

- **ఎంపీ పోరిక బలరాం నాయక్ చొరవతో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం**



మహబూబాబాద్/కేసముద్రం /డిసెంబర్ 29/అక్షరం న్యూస్ :-

కేసముద్రం మండలం క్యాంపు తండా గ్రామపంచాయతీ శివారు వనాలకుంట తండాలో సోమవారం ఎంపీ పోరిక బలరాం నాయక్ మంజూరు చేసిన రూ.5 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ధరావత్ కైక ప్రారంభించారు.ఇదే రోజున నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం గ్రామ ప్రజల అవసరాల ద ృష్ట్యా మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించడం విశేషంగా నిలిచింది.ఈ సందర్భంగా సర్పంచ్ ధరావత్ కైక మాట్లాడుతూ, “వనాలకుంట తండాలో తాగునీటి కాలుష్యం కారణంగా ఇప్పటివరకు దాదాపు 25 మంది కిడ్నీ వ్యాధుల బారిన పడడం బాధాకరం. ఈ పరిస్థితిని గుర్తించి ఎంపీ పోరిక బలరాం నాయక్ వెంటనే స్పందించి మినరల్ వాటర్ ప్లాంట్ మంజూరు చేయడం గిరిజనుల ఆరోగ్య పరిరక్షణకు గొప్ప ముందడుగు” అని అన్నారు.అలాగే, “ఎంపీ ఎప్పటికప్పుడు గిరిజన గ్రామాల సమస్యలపై ప్రత్యేక ద ృష్టి సారిస్తూ అభివ ృద్ధి పనులకు నిధులు కేటాయిస్తున్నారు.భవిష్యత్తులో కూడా వనాలకుంట తండా అభివ ృద్ధికి ఆయన సహకారం కొనసాగుతుందని ఆశిస్తున్నాం” అని సర్పంచ్ పేర్కొన్నారు.ఎంపీ చొరవతో స్వఛ్ఛమైన తాగునీటి సదుపాయం కలగడం పట్ల గ్రామపంచాయతీ పాలకమండలి హర్షం వ్యక్తం చేసింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ధరావత్ రవి, గ్రామ ఉపసర్పంచ్ శేఖర్, వార్డు సభ్యులు అరుణ, సునీత, అనూష, సరిత, లాలు స ృజన్ తదితరులు పాల్గొన్నారు.



# దుమ్ము ధూళితో నిండిపోతున్న టెంపరరీ టౌన్షిప్...

## లారీలతో ఇబ్బంది పడుతున్న పేషెంట్లు

జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎన్టిపిసి టెంపరరీ టౌన్షిప్ పక్కనగల రహదారిపై వే బ్రిడ్జ్ ఏర్పాటు చేయడంతో ఈ ప్రాంతం దుమ్ము దూళితో నిండిపోతుంది. రోజు ఇతర ప్రాంతాలకు బూడిద తరలించే లారీలు ఇక్కడ రోడ్డుపై వరుసగా నిలిచి ఉండడంతో వాహనదారులకు డ్యూటీలకు వెళ్లే వారికి ఇబ్బందులు కలుగుతున్నాయి. రోడ్డు పక్కనే ఈఎస్ఐ ఆసుపత్రి ఉండడంతో ఇక్కడికి వచ్చే పేషెంట్లు దుమ్ము దూళి వల్ల ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా సమీపంలోనే ఉన్న మోటార్ వాహన కార్యాలయం కు వచ్చే వందలాది మంది ఈ దుమ్ము దూళి వల్ల తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. రోడ్డుపై వరుసగా నిలిపి ఉంచడంతో లారీలు, బూడిద ట్యాంకర్లు వల్ల కూడా ఇక్కడ ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. తెలంగాణ ప్లాంట్లో యాష్ పాండ్ నుంచి ప్రతి రోజు వేలాది టన్నుల బూడిదను తరలిస్తున్నారు. వివిధ ప్రాంతాలకు వెళ్లే బూడిద లారీలు ట్యాంకర్లు ఇక్కడ వే బ్రిడ్జి దగ్గరే నిలిపి



ఉంచుతున్నారు. గంటల తరబడి ఈ వాహనాలు అక్కడే ఉండడంతో పాదచారులకు వాహనదారులకు డ్యూటీలు వెళ్లే వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ బూడిద లారీల వల్ల ఈ ప్రాంతం మొత్తం బూడిద దుమ్ము తో నిండిపోతుంది. బూడిద దుమ్ము గాలిలో కలిసి పోయి ఈ ప్రాంతం లో వాయు కాలుష్యం పెరుగుతుంది. పక్కనే ఉన్న టెంపరరీ టౌన్షిప్ లో నివసించే వారికి కూడా ఈ బూడిద దుమ్ము వల్ల అనారోగ్యం పాలవుతున్నారు. ఎన్టిపిసి యాజమాన్యం ఈ రోడ్డుపై వే బ్రిడ్జి వద్ద నిరంతరం నీళ్లు వాటర్ ట్యాంకర్ తో చెల్లించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. నీళ్లు చల్లడం వల్ల బూడిద దుమ్ము పైకి లేవకుండా ఉండడంతో స్థానికులకు కొంత ఉపశమనం కలుగుతుంది. లేదా రోడ్డు పక్కనే ఉన్న ఈ వే బ్రిడ్జి ను రైల్వే ట్రాక్ సమీపంలోకి తరలించాలని పలువురు కోరుతున్నారు. జనసంచారం లేకుండా ప్రధాన రహదారికి దూరంగా ఉండే వే బ్రిడ్జ్ నిర్మిస్తే అందరికీ సౌకర్యంగా ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఎన్టిపిసి యజమాన్యం తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



# బాధితులను పరామర్శించిన మల్లి బాబు యాదవ్..

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 29 /వైరా (అక్షరం న్యూస్ )

నేలకొండపల్లి మండలం భైరవుని పల్లి గ్రామానికి చెందిన కనక బండి నారాయణ యాదవ్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. సోమవారం జరిగిన వారి దశదినకర్మ కార్యక్రమాల్లో పాల్గొన్న అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.వారి కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. 1992-93 లో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఏర్పడిన గొర్రెల సంఘాల నేపథ్యంలోనే మురళీక ృష? గొర్రెల పెంపకం దారుల సంఘం భైరవునిపల్లి ఏర్పడిందని, సంఘం ఏర్పాటుకు కనక బండి నారాయణ చేసిన క ృషి మరువలేనిదని మల్లి బాబు



యాదవ్ గుర్తు చేశారు. నేను చిన్నవాడిని అయినప్పటికీ ఇలాంటి పెద్దలంతా సహకరించడం వల్లనే ఆరోజున నేను జిల్లా అంతటా తిరిగి సంఘాల అభివ ృద్ధి కొరకు పాటుపడటం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమం లో కనక బండి వెంకటేశ్వర్లు కనక బండి రమేష్, రెడ్డి బోయిన సత్యనారాయణ, మల్లె బోయిన ఉపేందర్ జొన్నలగడ్డ శ్రీనివాసరావు, బుర్ర క ృష? మల్లెబోయిన శ్రీనివాస్, మన్నె క ృష? తెలగొర్ల లింగస్వామి, రాసాల కనకయ్య, కనక బండి కనకరాజు, చంద్రకాని మధు నూక చిన్న నాగయ్య, మల్లె బోయిన గోవిందరావు, మరియు తదితర యాదవ బంధువులు మిత్రులు పాల్గొన్నారు.



# మాలి రూప్సింగ్ కుటుంబాన్ని పరామర్శించిన సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధినేత

- **అనంతరం వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం రూ.3,000 ఆర్థిక సహాయం అందజేసిన సమ్మి గౌడ్.**



మహబూబాబాద్ /కేసముద్రం /డిసెంబర్ 29/అక్షరం న్యూస్ :- కేసముద్రం మండలం భూక్యారాం తండా గ్రామపంచాయతీ హౌసలి తండా కి చెందిన రాధమ్మ భర్త మాలి రూప్ సింగ్ ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులవగా స్థానిక గ్రామ సర్పంచ్ జాటోత్ సోమి,నునావత్ నరేష్,మాల్లి నరేష్, సురేష్ కోరిక,వారు అందించన సమాచారం మేరకు వారి కుటుంబ సభ్యులు కుమార్తెలు కాంతమ్మ,భద్రమ్మ,కుమారులు స్వామి,నాగేశ్వరరావు లను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపి మనోధైర్యాన్ని కల్పించారు సమ్మయ్య గౌడ్ చిలువేరు అనంతరం వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం, రూ.3,000 ఆర్థిక సహాయం అందజేసి అన్ని విధాల వారి కుటుంబానికి నా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని భరోసా కల్పించారు సమ్మిగౌడ్ ఈ సందర్భంగా తండావాసులు మాట్లాడుతూ మండల కేంద్రంలో సమ్మి గౌడ్ ఫౌండేషన్ నుండి నిరుపేదలకు చేస్తున్నటువంటి సేవలు అభినందనీయమని ఇలాంటి సేవలు అందిస్తున్నందుకు వారికి వారి కుటుంబానికి ఆ దేవుడి ఆశీర్వాదం ఎల్లవేళలా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జాటోత్ సోమి,మహమూద్ పట్నం గ్రామ పార్టీ అధ్యక్షులు మిట్టగడుపుల యాకుబ్,వార్డు సభ్యులు భద్రయ్య,బాల్ సింగ్, రమేష్,యూత్ అధ్యక్షులు జాటోత్ సంతోష్,యాకూబ్, నరేష్,భద్రయ్య,వీరన్న, సురేష్,శ్రీను,నరేష్, వెంకన్న,వీరన్న, దేవేందర్,పోలీస్, యాకోబ్,రమేష్, ఏఎన్ఎం కవిత,ఆశా వర్కర్ శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# వైరా కి ఏపిసీసీ ఇంచార్జ్ సుభాష్ యాత్రకి స్వాగతం పలికిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సత్యనారాయణ




ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 29 వైరా (అక్షరం న్యూస్)

వైరా కి వచ్చిన ఏపిసిసి ఇంచార్జ్ సుభాష్ యాత్ర కి సోమవారం అయ్యప్ప స్వామి ఆలయం వద్ద స్వాగతం పలికిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సత్యనారాయణ శాలువా కప్పి సన్మానించారు. అనంతరం అయ్యప్ప స్వామి నిర్వహి. అనంతరం నిర్వహి స్వామి ఆలయంలో పూజలు నిర్వహించినారు .స్వాగతం పలికిన వారిలోపిసిసి మేంబర్ మహమ్మద్ జావిద్, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య ,వైరా మార్కెట్ చైర్మన్ బోళ్ళ రంగారావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు, డాక్టర్ కాపా మురళీక ృష? ,రంగా జనార్ధన్, పమ్మి అశోక్ ,వీరంశెట్టి సీతారాములు, వెంగళ క ృష? పెద్దపొలు లక్ష్మయ్య, మరికంటి రామ్ గోపాల్ ,పల్లపు కొండలు తదితరులు ఉన్నారు.

# తెలంగాణ రాష్ట్రం నుండికరాటే పోటీలలో నేషనల్ కు ఎంపికైన టింగు,జయ సాయి చరణ్




జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జా తీ య ం స్థా ం ం ం లో సెలక్షన్ కోసం నిర్వహించిన కరాటే పోటీలలో గోదావరిఖని క ృష?వేణి టాలెంట్ స్కూల్ లో 8వ తరగతి చదువుతున్న టింగ్ జయ సాయి చరణ్, గోల్డ్ మెడల్ సాధించారు. గోదావరిఖని తిలక్ నగర్ కు చెందిన డ్రాగన్ షాటో కాన్ కరాటే క్లబ్ మాస్టర్ పసునూటి చందు శిక్షణలో కరాటేలో,శిక్షణ పొందారు. ఆదివారం రాత్రి పెద్దపల్లి జిల్లా,గోదావరిఖని పట్టణంలోని ఆర్ సి ఓ ఏ క్లాస్ లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎస్ జి ఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) జాతీయ స్థాయి అండర్ 17 కరాటే టోర్నమెంట్స్ నిర్వహించారు, తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి పది జిల్లాలు ప్రస్తుత 33 జిల్లాల నుండి వివిధ పాఠశాలలకు చెందిన,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు జాతీయ స్థాయి పోటీల ఎంపికలోబాలుర విభాగంలో మైనస్ 45 విభాగంలో టింగ్ జయ సాయి చరణ్ తెలంగాణ రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో గెలుపొంది స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నుండి,గోల్డ్ మెడల్ సాధించారు, 2026 జనవరి 30 31 భారతదేశవ్యాప్తంగా ప్రభుత్వపరంగా పూణే నగరంలో నిర్వహించే జాతీయస్థాయి కరాటే పోటీలలో పోటీపడే అవకాశం లభించింది, రాష్ట్ర ప్రభుత్వం పక్షాన తెలంగాణ ప్రభుత్వం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మైనస్ 45 విభాగంలో జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, శోభారాణి కరాటే మాస్టర్ పసునూటి చందు క ృష?వేణి స్కూల్ నిర్వాహకులు జయ సాయి చరణ్ ను అభినందించారు.

# తగ్గిన దోపిడీలు, దొంగతనాలు, చైన్ స్నాచింగ్, హత్యలు...

- 9శాతం పెరిగిన రికవరీ (2.45 కోట్ల రూపాయల విలువ గల చోరీ సొత్తు... రికవరీ...
- సైబర్ నేరగాళ్లు దోచుకున్న 4.5 కోట్ల రూపాయలు బాధితుల ఖాతాలో జమ.. మరో 1.5 కోట్ల రూపాయలు హెూల్డ్..
- ప్రాసిక్యూషన్, పోలీస్ అధికారుల సమన్వయంతో పెరిగిన దోషులకు శిక్ష శాతం...
- 11 కేసుల్లో జీవితఖైదు..
- గంజాయి సేవించే వారిపై కేసులు నమోదు చేయడంతో గంజాయి సరఫరా కట్టడి..
- స్వల్పంగా పెరిగిన రోడ్డు ప్రమాదాలు..928 ప్రమాదాలలో 332 మంది మృతి..
- లోక్ ఆధాలాత్ ద్వారా 36,709 కేసుల పరిస్కారం...
- ఈ ఏడాదిలో 9792 కేసులు నమోదు..
- వార్షిక నివేదిక - 2025 వెల్లడించిన పోలీస్ కమిషనర్




ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్/ డిసెంబర్ 29 (అక్షరం న్యూస్)

పోలీస్ యంత్రాంగం సమిష్టి కృషితో ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేరాలు నియంత్రణలో వున్నాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఖమ్మం పోలీస్ కమిషనరేట్ వార్షిక నివేదిక -- 2025 ను పోలీస్ కమిషనర్ వెల్లడించారు. సమర్థవంతమైన పోలీసింగ్‌తో ఈ ఏడాది దోపిడీలు, ఇంటి దొంగతనాలు, చైన్ స్నాచింగ్, హత్యలు, హత్యాయత్నాలు వంటి ప్రధాన నేరాలు గణనీయంగా తగ్గాయన్నారు. గత ఏడాదితో పోలిస్తే చోరీ సొత్తు రికవరీ 9 శాతం, నేరాలను ఛేదించడం 11 శాతం పెరిగిందన్నారు. సైబర్ నెరగాళ్లు దోచుకున్న సుమారు 4.5 కోట్ల నగదును భాదితుల అకౌంట్లలోకి తిరిగి జమా అయ్యేలా చేయడంతో పాటు మరో 1.5 కోట్ల రూపాయలు హెూల్డ్ చేసేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. లోక్ ఆధాలాత్ ద్వారా 36,709 కేసుల పరిస్కారం లభించిందన్నారు.




**ప్రాసిక్యూషన్ అధికారులు, పోలీసుల సమన్వయంతో దోషులకు శిక్ష శాతం పెరిగిందన్నారు.**

ఈ ఏడాది జరిగిన 928 రోడ్డు ప్రమాదాలలో 332 మంది మృతి చెందారని, మరో 809 మంది గాయపడ్డారని తెలిపారు.గంజాయి సేవించే వారిపైన కేసులు నమోదు చేయడంతో గంజాయి సరఫరా కట్టడి చేశామన్నారు.శాంతి భద్రతల పరిరక్షణలో నేరాల నియంత్రణకు విజుబుల్ పోలీసింగ్ విధానాన్ని అమలు చేస్తున్నామని, నేరాలు జరిగే చోటుకు ఉన్నతాధికారులు పరిశీలనకు వెళ్లడం ద్వారా వాటి పరిష్కారంతో పాటు నేరాల కట్టడికి చర్యలు చేపట్టామన్నారు.

పోలీస్ పెట్రోలింగ్, ఆకస్మిక వాహనాల తనిఖీ, కమ్యూనిటీ కాంటాక్ట్స్ కార్యక్రమాలు, ప్రజలతో సమన్వయం, ప్రధాన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా నేరాల నియంత్రణకు చర్యలు చేపట్టామన్నారు. సాంకేతిక పరిజ్ఞానం వినియోగంలో అధికారులు, సిబ్బందికి శిక్షణ నిప్పించడం ద్వారా ఫింగర్ ప్రింట్స్, ఇతర ఆధారాల సేకరణ ద్వారా చోరీ సొత్తును రికవరీ చేయడంలో గణనీయమైన పురోగతిని సాధించామన్నారు. చోరీ కేసుల్లో నిందితులను త్వరగా గుర్తించడం, వారి కదలికలపై నిఘా పెట్టడం, జైలు నుంచి విడుదలైన నేరస్థులపై నిఘా వేయడం ద్వారా ఘటనలను కట్టడి చేశామన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటులో ప్రజల భాగస్వామ్యం ముఖ్యమని, ప్రతి కాలనీలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు ముందుకు రావాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా బ్లాక్ స్పాట్ గా గుర్తించిన ప్రదేశాల్లో లోపాలను సరిదిద్ది సిగ్నల్ లైట్లు, బారికేడ్ల వినియోగం, రేడియం స్టిక్కర్లతో సైన్ బోర్డులు, స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు చేశారు. విద్యా సంస్థల్లో సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.సమావేశంలో అడిషనల్ డీసీపీలు ప్రసాద్ రావు, రామానుజం, ఏసీపీలు వసుంధర యాదవ్, రమణమూర్తి, తిరుపతిరెడ్డి, మహేష్, సర్వర్, సత్యనారాయణ పాల్గొన్నారు

### శాంతిభద్రతలలో భాగంగా

# గోదావరిఖని పరిధిలో కట్టుదిట్టమైన పోలీస్ నాకాబంది

- అక్రమాలకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు చెక్... ప్రజా రక్షణే లక్ష్యం : పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి
- నూతన సంవత్సర వేడుకలకు డీజే లకు అనుమతి లేదు

జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు మంచిర్యాల డీసీపీ బి. రామ్ రెడ్డి ఉత్తర్వుల ప్రకారం గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ పర్యవేక్షణ లో గోదావరిఖని వన్ టౌన్ సీఐ ఇంద్రసేన రెడ్డి, రవీందర్ ల ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని 5 ఇంక్లైన్, విటల్ నగర్, తిలక్ నగర్ డౌన్, తిలక్ నగర్, రమేష్ నగర్, చంద్ర శేఖర్ నగర్, సంతోష్ నగర్, ద్వారకా నగర్ ప్రాంతాలలో సీఐ-02,ఎస్ ఐ 12, సిబ్బంది-100 మంది తో ఒకేసారి నేర నియంత్రణ ముందస్తు చర్యలు భాగంగా నాకాబంది నిర్వహించి వాహనాలను తనిఖీలు నిర్వహించారు. ఈ వాహన తనిఖీల్లో పెద్దపెల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసిపి ఎం రమేష్ లు స్వయంగా పాల్గొని వాహన తనిఖీలు చేపట్టారు. అక్రమ రవాణా,ప్రభుత్వ నిషేధిత పదార్థాలు రవాణా, అనుమానిత వ్యక్తుల కట్టడి, నేరాల నియంత్రణ, అవాంఛనీయ సంఘటనలను అరికట్టడానికి, నేరాలకు దొంగతనాలకు పాల్పడిన వ్యక్తులు, అనుమానితులు, దొంగిలించబడిన వస్తువులు,



సరైన పత్రాలు లేని వాహనాలను పట్టుకోవడానికి, భాగంగా గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా కార్యకలాపాలు జరగకుండా కట్టడి చేయడంతో పాటు, దొంగతనాలు,చైన్ స్నాచింగ్ లు వంటి ఇతర నేరాలను నివారించేందుకు ఈ తనిఖీలు నిర్వహించడం జరిగింది. నాకాబందీ సమయంలో అనుమానిత వ్యక్తులు మరియు అనుమానాస్పద వాహనాలను ఆపి సమగ్రంగా తనిఖీలు నిర్వహించారు. వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్,డ్రైవింగ్ లైసెన్స్,ఇన్సూరెన్స్, ఫిట్నెస్, పొల్యూషన్ వంటి ధ్రువ పత్రాలను పరిశీలించారు.డ్రంక్ అండ్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్,ట్రిపుల్ రైడింగ్,మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ లేని వారు, వాహన ధ్రువ పత్రాలు లేని వారిపై పోలీస్ అధికారులు కేసులు నమోదు చేసి, 80 ద్విచక్ర వాహనాలు, 06 ఆటో లు, 03 కార్లు లకు జరిమానా విధించి వారికి రోడ్డు సేఫ్టీ, ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా వాహనదారుల వివరాలు, వారు వెళ్లే ప్రదేశం వివరాలు, వాహనాలలో ఉన్న వారి వివరాలు తెలుసుకోవడం జరిగింది. శాంతి భద్రతల పరిరక్షణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధానికి సంబంధించి ఈ నాకాబంధి కార్యక్రమం నిర్వహించడం జరిగింది అన్ని డీసీపీ తెలిపారు.ఈ ప్రక్రియను నూతన సంవత్సరం వేడుకల సందరరేగా డిసెంబర్ 31 రోజు కూడా నిర్వహించడం జరుగుతుంది అని, 10 గంటల తరువాత స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని, నూతన సంవత్సర వేడుకలు వారి వారి కుటుంబ సభ్యులతో ఇంట్లో జరుపుకోవాలని, అనవసరంగా రోడ్లపైకి వచ్చి వాహనదారులకు ప్రజలకు ఇబ్బంది కలిగించే లాగా ప్రవర్తించడం చేస్తే చట్టబడమైన కఠిన చర్యలు తప్పవని యువత తాత్కాలిక ఆనందాల కోసం తమ బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని సూచించారు. ఇలాంటి తనిఖీలు మరింత కఠినంగా కొనసాగిస్తామని, ప్రజలు పోలీసులకు సహకరించాలని డీసీపీ విజ్ఞప్తి చేశారు.




## జాతీయ స్థాయి లక్ష్యంగా ముందుకు సాగాలి..

- ఖమ్మం మహిళల కబడ్డీ జట్టును అభినందించిన దయాకర్ రెడ్డి..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్/ డిసెంబర్ 29 (అక్షరం న్యూస్)

ఖమ్మం : రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో తృతీయ బహుమతి సాధించిన ఖమ్మం జిల్లా మహిళల జట్టు మరింత మెరుగైన ఆటతీరుతో జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జి, ఖమ్మం జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు తుంబూరు దయాకర్ రెడ్డి ఆకాంక్షించారు. కరీంనగర్‌లో ఈ నెల 25 నుంచి 28వ తేదీ వరకు కరీంనగర్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 72వ తెలంగాణ రాష్ట్రస్థాయి స్త్రీ, పురుషుల కబడ్డీ క్రీడా ఉత్సవాల్లో ఖమ్మం జిల్లా మహిళల జట్టు స్త్రీల విభాగంలో తృతీయ బహుమతి సాధించి కాంస్యంతో నిలిచింది. ఈ సందరరేగా జట్టు సభ్యులను దయాకర్ రెడ్డి మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో సోమవారం అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... క్రమశిక్షణతో కూడిన శిక్షణ, పట్టుదలతో ముందుకు సాగితే రాష్ట్రాన్ని దాటి జాతీయ స్థాయిలోనూ ఖమ్మం క్రీడాకారిణులు సత్తా చాటగలరని అన్నారు. అదేవిధంగా డీ వై ఎస్ వో తుంబూరు సునీల్ రెడ్డి కూడా అభినందించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కటికల క్రిస్టాఫర్ బాబు, జట్టు కోచ్ శివ జ్యోతి, మేనేజర్ శ్రీనుతో పాటు కబడ్డీ అసోసియేషన్ సభ్యులు పాల్గొని జట్టును అభినందించారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుక చౌదరి ...



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 27/ వైరా (అక్షరం న్యూస్ )

వైరా కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు రేచర్ల నాగేశ్వరరావు, వెంకటేశ్వరి దంపతులు ముద్రించబడిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను కేంద్ర మాజీ మంత్రి ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుక చౌదరి హైదరాబాదులో వారి నివాసంలో ఆవిష్కరించారు. 2026 సంవత్సరంలో రైతులు ,రైతు కూలీలు మరియు ప్రజానీకం అందరూ సుఖసంతోషాలతో జీవనాన్ని కొనసాగించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, కట్ల సంతోష్, కట్ల. నాగరాజు, రేచర్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కుందూరు శ్రీనివాస్ రెడ్డికి ఘన సన్మానం



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

స్థానిక గంగానగర్ లారీ అసోసియేషన్ కార్యాలయంలో ఆదివారం రాత్రి రోజున ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ అధ్యక్షులు అన్వర్ , ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.గౌరవనీయులైన రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సంపూర? సహకారం, నిరంతర కృషి ఫలితంగా బొగ్గు లోడింగ్ గణనీయంగా పెరగడంతో పాటు, ఫేస్%--%2 లోడింగ్ పునఃప్రారంభానికి కీలకంగా సహకరించిన లారీ అసోసియేషన్ అధ్యక్షులు కుందూరు శ్రీనివాస్ రెడ్డ విశేష సేవలకు గుర్తింపుగా ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ సభ్యులు, ట్రాన్స్పోర్ట్ గుమస్తాలు కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం కుందూరు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,“మన సంఘ చరిత్రలోనే తొలిసారిగా ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంఘ అధ్యక్షుడికి సన్మానం జరగడం గర్వకారణం. ఈ విజయానికి మార్గదర్శకత్వం వహించిన ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు. లారీ అసోసియేషన్, ట్రాన్స్పోర్ట్ సంఘం ఎల్లవేళలా మాకు వెన్నుదండగా నిలుస్తున్న ఎమ్మెల్యే గారి సహకారం మరువలేనిది” అని తెలిపారు.ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ సెక్రటరీ అమ్ము, బుకింగ్ ఇన్‌చార్జ్ తరుణ్,వైస్ ప్రెసిడెంట్ సుభాని,కోశాధికారి రఘుపతిరావు,బయటి లోడింగ్ ఇన్‌చార్జ్ రవి,శామంతుల రాజు, సీతయ్య, కరీం, ఈసంపల్లి రవితో పాటుఅధిక సంఖ్యలో లారీ డ్రైవర్లు, ఓనర్లు, ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

# 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ శంకుస్థాపనకు చేయాలి...

- గౌడ కులస్తులకు ఉపాధి కల్పించాలి...
- విశ్వబ్రాహ్మణులకు పెన్షన్లు ఇవ్వాలి...
- సింగరేణిలో మారు పేర్లు- విజిలెన్స్ బాధితులకు ఉపాధి కల్పించాలి...
- అసెంబ్లీలో ప్రస్తావించిన రామగుండం శాసనసభ్యులు శ్రీ రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్...

జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండంలో 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంటు ఏర్పాటు విషయంలో ఇటీవల మంత్రి వర్గంలో కేబినెట్ నిర?యం తీసుకోవడం గొప్ప విషయమని అసెంబ్లీ సమావేశాలలో రామగుండం ఎమ్మెల్యే శ్రీ రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ పేర్కొన్నారు. అయితే ఇందుకోసం సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈ ప్రాంతానికి వీలైనంత తొందరగా వచ్చి ప్లాంటు ఏర్పాటుకు సంబంధించి శంకుస్థాపన చేయాలని ఆయన కోరారు. తద్వారా ఈ ప్రాంతంలో అర్హత కలిగిన యువతకు ఉపాధి కల్పించే అవకాశం ఉందని పేర్కొన్నారు.



### గౌడ కులస్తులకు ఉపాధి...

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో పారిశ్రామిక అభివ ృద్ధి వల్ల గౌడ కులస్తులు ఉపాధి కోల్పోయే పరిస్థితులు ఏర్పడ్డాయని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే చాలా వరకు గౌడ కులస్తులకు సంబంధించిన తాటి, ఈత చెట్లు పరిశ్రమల ఏర్పాటు కింద కనుమరుగయ్యాయని అన్నారు. అయితే వారి జీవనోపాధి కోసం సింగరేణి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుల సమీపంలో ఉన్న ఖాళీ ప్రదేశాలను అప్పగిస్తే తాటి, ఈత వనాలను ఏర్పాటు చేయడం వల్ల వారికి జీవనోపాధి కలిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ విషయంలో మంత్రి శ్రీధర్ బాబు ద ృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు.

### మారుపేర్ల సమస్యలు పరిష్కరించాలి...

సింగరేణిలో గత కొంతకాలం నుంచి పెండింగ్‌లో ఉన్న మారుపేర్ల బాధితులకు సంస్థలో వెంటనే ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. కార్మికుల వారసులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, వారికి సంబంధించిన విజిలెన్స్ ఎంక్వయిరీలు త్వరగా పూర్తిచేసి సంస్థలో ఉద్యోగం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ పెద్దలను కోరారు.

### విశ్వబ్రాహ్మణులకు పెన్షన్ ఇవ్వాలి...

ప్రధానంగా రాష్ట్రవ్యాప్తంగా విశ్వ బ్రాహ్మణులకు సంబంధించి 50 ఏళ్ల వయసు నిండిన వారికి పెన్షన్ విధానం అమలు చేయాలని కోరారు. సూక్ష్మ పనులు నిర్వహించే వారు కంటి సమస్యలతో బాధపడుతున్నారని పేర్కొన్నారు. వారి కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బంది పడకుండా 50 ఏళ్లకే పెన్షన్లు ఇవ్వాలన్నారు. అదేవిధంగా పుస్తె- మట్టలు తయారు చేసేందుకు అవకాశం కల్పించాలని కోరారు.

## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కొండ శ్రీధర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అల్లం వినోద్ రెడ్డి

పెద్దపల్లి, టౌన్ డిసెంబర్ 29 అక్షరం న్యూస్



పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కొండ శ్రీధర్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజ్జన్న యువసేన వ్యవస్థాపకులు, అధ్యక్షులు అల్లం వినోద్ రెడ్డి డాక్టర్ శ్రీధర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అల్లం వినోద్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజారోగ్య పరిరక్షణలో డాక్టర్ కొండ శ్రీధర్ అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని మరింత అభివ ృద్ధి పథంలో నడిపిస్తూ, సామాన్య ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఆయన చేస్తున్న క ృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇంకా ఉన్నత పదవులను అధిరోహిస్తూ ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ, తన జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ క ృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తన వంతు బాధ్యతగా మరింత శ్రమిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, విజ్జన్న యువసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొని డాక్టర్ శ్రీధర్‌కు హ ృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## ఛత్రపతి శివాజీ మహారాజు విగ్రహా ఏర్పాటుకు కలెక్టర్ కు వినతిపత్రం



రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్: (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట చౌరస్తాలో ఛత్రపతి శివాజీ మహారాజు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దుమాల శ్రీకాంత్ మాట్లాడుతూ,"ఛత్రపతి శివాజీ మహారాజు కేవలం ఒక రాజు మాత్రమే కాదు, భారతదేశ ఆత్మగౌరవానికి, స్వాభిమానానికి, ధైర్యానికి ప్రతీక అన్నారు. ధర్మం, న్యాయం, ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పరిపాలించిన మహానుభావుడనీ అన్నారు. అలాంటి మహావీరుని విగ్రహం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేయడం ద్వారా యువతకు స్ఫూర్తి లభిస్తుందని, దేశభక్తి భావాలు మరింత బలపడతాయని" అన్నారు. అలాగే, "ప్రతిరోజూ వేలాది మంది ప్రజలు, విద్యార్థులు, యువకులు ఈ చౌరస్తా గుండా ప్రయాణిస్తుంటారన్నారు. అక్కడ ఛత్రపతి శివాజీ మహారాజు విగ్రహం ఏర్పాటు అయితే, అది కేవలం ఒక విగ్రహం కాకుండా ు త్యాగం, ధైర్యం, స్వదేశాభిమానం, పరాక్రమానికి నిలువెత్తు ప్రతీకగా నిలుస్తుంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీజేపీ నాయకులు అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్, ప్రధానకార్యదర్శి మెర్గు శ్రీనివాస్,మొర రవి, మొర శ్రీహరి, సూరం వినయ్, గాలి శ్రీనివాస్, దూడం సురేష్, సిద్ధి దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ జగదీశ్వరరావుకు డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి.. సన్మానించిన విద్యాధికారి

కాల్వ శ్రీరాంపూర్/ పెద్దపల్లి జిల్లా/ డిసెంబర్ 29/అక్షరం న్యూస్:



మండల తాహసిల్దారుగా విధులు నిర్వహిస్తున్న పుల్లూరు జగదీశ్వర్ రావుకు డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి పొందిన సందర్భంగా మండల విద్యాధికారి సిరిమల్లె మహేష్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా విద్యాధికారి సిరిమల్లె మహేష్ మాట్లాడుతూ తహసిల్దారుగా పనిచేస్తున్న అతి తక్కువ కాలంలోనే డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి రావడం శుభ పరిణామమని ఈ పదోన్నతి వారి సేవలకు బహుమానంగా భావిస్తూ ఇంక మరెన్నో పై స్థాయి పదోన్నతులు పొందాలని కోరారు

## ముందస్తు అరెస్టులు హేయమైన చర్య

- మాజీ సర్పంచ్ తడెపు జ్యోతి ఎల్లం



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -29(అక్షరం న్యూస్ )

అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో మాజీ సర్పంచులను ముందస్తుగా అదుపులోకి తీసుకోవడం ప్రభుత్వ హేయమైన చర్యకు నిదర్శనమని ముస్తాబాద్ మండలంలోని చిప్పల పల్లి మాజీ సర్పంచ్ తడెపు జ్యోతి ఎల్లం అన్నారు. సోమవారం ముస్తాబాద్ పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా, నేటికీ బకాయిలు చెల్లించకపోవడం సర్పంచులపై ముఖ్యమంత్రి అనుసరిస్తున్న కక్ష సాధింపు చర్యేనని అన్నారురాబోయే 15వ ఆర్థిక సంఘం నుంచి సుమారు రు 3000 వేల కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేసి, సర్పంచులతో పాటు గ్రామ పంచాయతీ కార్యదర్శుల పెండింగ్ బిల్లులను చెల్లించాలని వారు డిమాండ్ చేశారు

## అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ముస్తాబాద్ లో ఆశాల ముందస్తు అరెస్టులు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -29(అక్షరం న్యూస్ )

అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలోపెండింగ్ బిల్లులు తమ సమస్య లను పరిష్కరించాలని ఆశాలు వెళ్తారని ముస్తాబాద్ మండల ఆశా వర్కర్లను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆశాలు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నిరసన వ్యక్తీకరణకు హక్కు ఉందని, శాంతియుతంగా తమ డిమాండ్లు వినిపించాలనుకున్న నాయకులు, ఆశా వర్కర్లను అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని వ్యాఖ్యానించారుఈ ముందస్తు అరెస్టులపై స్పందించిన పోలీసులు, శాంతిభద్రతల పరిరక్షణ కోసమే ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పరిస్థితిని ద ృష్టిలో ఉంచుకొని ముందస్తు జాగ్రత్త చర్యలుగా అరెస్టులు చేశామని స్పష్టం చేశారు అరెస్ట్ ఐనా వారిలో బి మంజుల, ఎస్ లక్ష్మి, దేవలక్ష్మి, మాధవి, కల్పనా, గంగ, పద్మ, రేణుక, దేవిక, నిర్మల, జ్యోతి, అనురాధ, జామున, సంధ్య, కరుణ, సరళ వాణి, జ్యోతి, లక్ష్మి, లు ఉన్నారు

## రాబోయే ఎన్నికలలో బీసీలకు దామాషా పద్ధతిలో సీట్లు కేటాయించాలి

- టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు వినతి పత్రం అందించిన భేరి రామచంద్ర యాదవ్



శేరిలింగంపల్లి అక్షరం ప్రతినిధి రాబోయే ఎంపిటిసి, జెడ్పిటిసి, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ కౌన్సిలర్స్ చైర్మన్లు బీసీలకు ఎన్నికలలో దామాషా ప్రకారం గ్రామీణ పట్టణ స్థాయిలో బీసీలకే సీట్లు కేటాయించాలని, ఎక్కువ జనాభా ఉన్న బీసీలకే పట్టం కట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్రర్ యాదవ్ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షుడు మాట్లాడుతూ బీసీ వాట కోసం ఎన్నికలలో బీసీలకే సీట్లు వచ్చేలా చర్యలు తీసుకుంటామని ఇలాంటి విషయాలను రాష్ట్ర ముఖ్యమంత్రి ద ృష్టికి తీసుకువస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బేరి సంతోషం వ్యక్తం చేస్తూ ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో ఉస్మానియా విద్యార్థి సంఘం నాయకులు నిరంజన్ యాదవ్, సందీప్ యాదవ్, క ృష? గౌడ్, రమేష్ ముదిరాజ్, పద్మశాలి సంఘం అశోక్, నాయి బ్రాహ్మణ సంఘం సాయిలు, రజక సంఘం కిషోర్, లెనిన్ యాదవ్, శశాంక్ యాదవ్, క్రాంతి కుమార్, సంతోష్ కుమార్, సంపత్ కుమార్ యాదవ్, యాదవ్ సంఘం బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో విశ్వ బ్రాహ్మణుల సమస్యలపై ఎమ్మెల్యే గళం... విశ్వకర్మ సంఘం హర్షం

జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్



రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అసెంబ్లీ సమావేశాల్లో విశ్వ బ్రాహ్మణ సమాజానికి సంబంధించిన సమస్యలను లేవనెత్తి, వాటి పరిష్కారం కోసం మాట్లాడినందుకు పెద్దపల్లి జిల్లా విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా జిల్లా విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా అధ్యక్షులు బిమోజు సురేంద్ర చారి, విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏదూలపురం వెంకటేష్ మాట్లాడుతూ%"% శాసనసభ వేదికగా విశ్వ బ్రాహ్మణుల జీవనోపాధి, సంక్షేమం, సంప్రదాయ వ ృత్తుల పరిరక్షణ వంటి అంశాలను ప్రస్తావించడం అభినందనీయమన్నారు. సమాజ సమస్యలపై ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చూపుతున్న చొరవకు క ృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా విశ్వ బ్రాహ్మణ సమాజానికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నుంచి తగిన సహకారం అందేలా క ృషి చేయాలని కోరారు. విశ్వ బ్రాహ్మణులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు దిశగా కూడా క ృషి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. విశ్వ బ్రాహ్మణుల ఆత్మగౌరవం, అభివ ృద్ధి కోసం శాసనసభలో స్వరం వినిపించిన ఎమ్మెల్యేకు విశ్వ బ్రాహ్మణుల సమాజం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని వారు పేర్కొన్నారు.

## ఉద్యమ నాయకునికి పదవి ఇవ్వలని సిరిసిల్ల నియోజకవర్గం నుండి గాంధీభవన్ కు భారీగా తరలిన కాంగ్రెస్ నాయకులు

రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/డిసెంబర్-29(అక్షరం న్యూస్)

సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించి ఇప్పటివరకు ఏ పదవి లేకున్నా నియోజకవర్గ ప్రజల గురించి నియోజకవర్గ అభివ ృద్ధి గురించి అహర్నిశలు కష్టపడుతూ ప్రజలతో మమేకమై ఉంటున్నారని

అటువంటి ఉద్యమ నాయకున్నీ అధిష్టానం విస్మరించడం తగదు అంటూ నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు జిల్లా నాయకులు నియోజకవర్గ నాయకులు భారీగా తరలివెల్లి కాంగ్రెస్ అధిష్టానానికి తమ విన్నపాన్ని వెల్లడించారు సానుకూలంగా స్పందించిన అధిష్టానం



త్వరలోనే వారికి తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు అని తెలిపారు

## ప్రతి రైతుకు సమృద్ధిగా యూరియా పంపిణీ. ..

# రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు..

**భూ విస్తీర్ణం ఆధారంగా రైతులకు యూరియా పంపిణీ చేయాలి..**

**10 రోజులలో రాష్ట్రవ్యాప్తంగా యూరియా బుకింగ్ యాప్ అమలు..**

**యూరియా బుకింగ్ యాప్, యూరియా పంపిణీపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి తుమ్మల..**



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 29 (అక్షరం న్యూస్) సాగుచేసే ప్రతి రైతుకు అవసరమైన మేర సమృద్ధిగా యూరియా సకాలంలో పంపిణీ చేసేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు సోమవారం హైదరాబాద్ నుంచి యూరియా బుకింగ్ యాప్, యూరియా పంపిణీపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణా రావుతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో సమావేశంలో ఖమ్మం కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిరాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి కేంద్ర ప్రభుత్వం నుంచి సరఫరా సరిగ్గా లేని కారణంగా గత సీజన్ లో యూరియా సరఫరాలో కొంత ఇబ్బందులు వచ్చినప్పటికీ రైతులకు 9.5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసామని మంత్రి తెలిపారు. ప్రస్తుత యాసంగి సీజన్ కు ఎటువంటి యూరియా కొరత లేదని, జిల్లా కలెక్టర్ల నుంచి ప్రతిపాదన అందిన వెంటనే స్టాకు పంపడం జరుగుతున్నదని మంత్రి తెలిపారు. యూరియా పంపిణీలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా ప్యాక్స్ కేంద్రాలలో, ప్రైవేటు డీలర్ల వద్ద అదనపు కౌంటర్లు ఏర్పాటు చేయాలని, యూరియా కొనుగోలు కోసం వచ్చే రైతులకు నీడ ఉండేలా షామియానా, త్రాగు నీరు వసతి కల్పించాలని మంత్రి తెలిపారు.యాప్ వినియోగంలేని జిల్లాలలో రైతుల పట్టా పాస్ పుస్తకాలను పరిశీలించి భూ విస్తీర్ణం ఆధారంగా యూరియా అమ్మకాలు జరిగేలా చూడాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు, సంబంధిత సిబ్బందిని సేల్ పాయింట్స్ వద్ద అందుబాటులో ఉంచాలని మంత్రి తెలిపారు. జిల్లాలో ఉన్న యూరియా స్టాక్ వివరాలతో ప్రెస్ నోట్ విడుదల చేయాలని, ప్రతి సెంటర్ వద్ద అవసరమైన మేర యూరియా స్టాక్ అందుబాటులో ఉంచాలని మంత్రి సూచించారు. యూరియా రైతులకు మాత్రమే చేరాలని, ఇతర అవసరాల కోసం బదిలీ కావద్దని మంత్రి స్పష్టం చేశారు. ప్రతిరోజు యూరియా స్టాక్ వివరాలను కలెక్టర్లు పరిశీలించాలని, అవసరం ఉన్న చోట వెంటనే పంపిణీ చేయాలని అన్నారు. రాబోయే పది రోజులలో రాష్ట్ర వ్యాప్తంగా యూరియా బుకింగ్ యాప్ వినియోగంలోకి వస్తుందని మంత్రి తెలిపారు.రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామకృష్ణా రావు మాట్లాడుతూలి సకాలంలోయూరియా పంపిణీ రైతులకు సంబంధించిన సున్నితమైన అంశమని, దీనిని జిల్లా కలెక్టర్ లు రెగ్యులర్ గా మానిటర్ చేయాలని సి.ఎస్. సూచించారు. జిల్లాలో అందుబాటులో ఉన్న యూరియా స్టాక్, డిస్ట్రిబ్యూషన్ పాయింట్స్ ఎక్కడ ఉన్నాయి, ప్రతిరోజు ఎంత యూరియా పంపిణీ జరుగుతుంది వంటి అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అన్నారు. రైతులకు యూరియా పంపిణీ చేయడంతో పాటు సంబంధిత వివరాలను ఎప్పటి కప్పుడు మీడియాకు అందిస్తూ సానుకూల దృక్పథం ఏర్పడేలా చూడాలని అన్నారు. గత సంవత్సరం కంటే 87 వేల మెట్రిక్ టన్నుల యూరియా అదనంగా రైతులకు సరఫరా చేయడం జరిగిందని సీఎస్ తెలిపారు.ప్రస్తుతం రాష్ట్రంలో 2 లక్షల 15 వేల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, ఎక్కడ ఎటువంటి కొరత లేదని, మొత్తం 11 వేల 912 సేల్ పాయింట్ల ద్వారా యూరియా రైతులకు విక్రయిస్తున్నామని అన్నారు. మహబూబ్ నగర్, జనగాం, నల్గొండ, పెద్దపల్లి, ఆదిలాబాద్ జిల్లాలలో డిసెంబర్ 20 నుంచి పైలెట్ ప్రాజెక్టు కింద యూరియా బుకింగ్ యాప్ ద్వారా యూరియా సరఫరా జరుగుతుందని, 82 వేల 59 మంది రైతులు 2 లక్షల 1 వేల 789 బ్యాగుల యూరియా యాప్ ద్వారా కొనుగోలు చేశారని తెలిపారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూలి ప్రతి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, ప్రైవేట్ డీలర్ల నుంచి రైతులకు యూరియా పంపిణీకి పటిష్ట చర్యలు తీసుకున్నామని అన్నారు. ప్రతి యూరియా షాపు వద్ద వాలంటీర్ లను ఏర్పాటు చేశామని అన్నారు. మార్క్ ఫెడ్ వద్ద మరో 8 వేల 100 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, డీసీఓ గంగాధర్, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## సిరిసేడు ప్రభుత్వ పాఠశాలకు 2లక్షల రూపాయలతో నూతన మరుగుదొడ్ల నిర్మాణం

- ప్రారంభించిన సర్పంచ్ రేణికుంట్ల శ్యామల కుమార్



కరీంనగర్/ ఇల్లందకుంట/డిసెంబర్ 29/అక్షరం న్యూస్: సిరిసేడు గ్రామంలో మిన్నెసోటా ఏరియా తెలంగాణ అసోసియేషన్ (ఎం ఏ టి ఏ) సౌజన్యంతో ప్రభుత్వ పాఠశాలకు 2 లక్షల వ్యయంతో విద్యార్థుల సౌకర్యార్థం బాత్రూమ్స్ ను కటంగురి అంజలిదేవి, రెడ్డి,సర్పంచ్ రేట్ల రేణికుంట్ల శ్యామల కుమార్, ఎంఈఓ రాములు నాయక్ లు ప్రారంభించారు, ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని పాఠశాల అభివృద్ధి కోసం మరిన్ని కార్యక్రమాలకు ఎం ఏ టి ఏ సహకారం అందిస్తుందని అన్నారు. ఎం ఏ టి ఏ సహకారంతో నిర్మించిన విద్యార్థుల బాత్రూమ్ పనులను ఎంతో శ్రద్ధతో దగ్గర ఉండి చేయించిన స్కూల్ హెచ్ఎం జగదీశ్వర్, ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగ రామకృష్ణ లకు మా తరుపున ప్రత్యేక ధన్యవాలు తెలుపుతున్నాం అన్నారు, విద్యార్థులు చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎం ఏ టి ఏ అసోసియేషన్ ఉప అధ్యక్షులు కటంగూరి విక్రాంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు బొమ్మెడి తిరుపతి, చింటూ,రాజయ్య, రేణుకుంట్ల రాములు, ఎజ్జు శ్రీను,కార్యదర్శి శ్రీనివాస్,గొట్టే శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# హెచ్-1 వీసాలపై కక్ష సాధింపు ధోరణి

- అధికాంలోకి వచ్చిన ఏడాదిగా బెదిరింపులు
- ట్రంప్ తీరుపై ఇంటాబయటా విమర్శలు

న్యూఢిల్లీ,డిసెంబర్29 వీసా కష్టాలు ఇప్పట్లో తీరేలా లేవు. భారత విదేశాంగశాఖ అమెరికాతో సంప్రదింపులు జరిపినట్లు విదేశాంగశాఖ ప్రతినిధి తెలిపారు. అయితే ఇదంతా కేవలం భారత్ పట్ల ట్రంప్ అనుసరిస్తున్న వ్యతిరేక వైఖరిగానే గుర్తించాలి. ప్రజలు ఇబ్బంది పడుతున్నా, టెక్ కంపెనీలు సూచించినా ట్రంప్ వైఖరిలో మార్పు రాలేదు. డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత భారత్‌కు భారీ స్థాయిలో నష్టం వాటిల్లింది. ఇప్పటి వరకు ఆయన తీసుకున్న నిర్ణయాలు అన్ని రకాలుగా భారత్‌ను కష్టాల్లో పడేశాయి. హెచ్ 1 బీ వీసాల ఫీజు భారీగా పెంచేశారు. హెచ్ 1బీ వీసా ఫీజులను ఏడాదికి 1,00,000 డాలర్లు వరకు పెంచారు. హెచ్ 1బీ వీసాల రుసుము పెంచిన కొన్ని రోజులకు మరో దారుణమైన నిర్ణయం తీసుకున్నారు.

విదేశీ చిత్రాలపై ఏకంగా 100 శాతం టారీఫ్‌లు విధించారు. అమెరికాలో భారతీయ సినిమాలకు మంచి ఆదరణ ఉంటుంది. అమెరికా తీసుకున్న ఈ నిర్ణయంతో భారత చిత్ర పరిశ్రమపై తీవ్ర ప్రభావం పడింది. ఇంతటితో ట్రంప్ కక్ష సాధింపు చర్యలు ఆగలేదు. భారత్‌నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే బియ్యంపై 50 శాతం టారీఫ్‌లు విధించారు. ఒకరకంగా చెప్పాలంటే 2025లో భారత్, అమెరికాల మధ్య సంబంధం టారీఫ్‌ల వివాదంతోటే గడిచిపోయింది. అవకాశం ఉన్న ప్రతీ దానిపై ట్రంప్ టారీఫ్‌లు వేసేశారు. తమ దేశంతో వాణిజ్య ఒప్పందాలు చేసుకోలేదన్న కోపంతో ఈ నిర్ణయాలు తీసుకున్నారు. వాణిజ్య ఒప్పందాలు చేసుకోలేదన్న కారణంతో ఆగస్టు నెలలో భారత్‌పై ఏకంగా 50 శాతం టారీఫ్‌లు వేశారు. రెండు దేశాల మధ్య చర్చలు జరిగినా ఫలితం లేకుండా పోయింది. రష్యాతో ఇండియా ఆయిల్ కొనుగోలు చేయటం ఇష్టం లేని ట్రంప్ బెదిరింపులకు దిగారు. రష్యాతో వ్యాపారం మానుకోకపోతే మరిన్ని టారీఫ్‌లు వేస్తామని హెచ్చరింరు. ఇలాంటి సమయంలో గత ఆగస్టు నెలలో ప్రధాని మోదీ చైనా పర్యటనకు వెళ్లారు. అక్కడ మోదీ, పుతిన్, జిన్ పింగ్ కలిశారు. పలు ఒప్పందాలు చేసుకున్నారు. ఈ ముగ్గురూ కలవటంపై ట్రంప్ తన సోషల్ మీడియా ఖాతాలో సెప్టెంబర్ 5వ తేదీన క్రిప్టిక్ మెసేజ్ పెట్టారు. డిసెంబర్ 8వ తేదీన అధ్యక్షుడు ట్రంప్ వైట్ హౌస్‌లో మాట్లాడుతూ అమెరికాలోని రైతులకోసం మల్టీ బిలియన్ డాలర్ రిలీఫ్ ప్యాకేజ్‌ను ప్రకటించారు.

ఈ సందర్భంగా భారత్, ఇతర ఆసియా దేశాలనుంచి అమెరికాకు ఎగుమతి అవుతున్న వ్యవసాయ ఉత్పత్తులపై విమర్శలు సైతం గుప్పించారు. ఇతర దేశాలనుంచి వస్తువుల్ని అమెరికాలోకి దిగుమతి చేసుకోవటం స్థానిక ఉత్పత్తిదారులకు సవాలుగా మారిందని అన్నారు. స్థానిక ఉత్పత్తిదారులను రక్షించటం కోసం, దిగుమతులకు అడ్డుకట్ట వేయటం కోసం భారీ మొత్తంలో టారిఫ్‌లు వేస్తామని స్పష్టం చేశారు. ఆయన మాట్లాడుతూ.. 'రైతులు ఎంతో అవసరమైన జాతీయ ఆస్థి. అమెరికాకు వెన్నెముక లాంటి వారని అన్నారు. రష్యా, చైనాలను తమ దారిలోకి తెచ్చుకోవడానికి భారత్‌ను అమెరికా పావుగా వాడుకుంటోందని అమెరికాకు చెందిన రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ట్రంప్ తీసుకునే నిర్ణయాల వల్ల అమెరికాకు లాభం కంటే నష్టమే ఎక్కువగా ఉందని అంటున్నారు. ఇది ఇలాగే కొనసాగితే రాబోయే సంబంధాలు మరింత దారుణంగా దెబ్బతింటాయని హెచ్చరిస్తున్నారు. అయితే, రెండు దేశాల మధ్య భవిష్యత్ వాషింగ్టన్, ఢిల్లీ తీసుకునే నిర్ణయాలపైనే ఆధారపడి ఉంటుందని చెబుతున్నారు. 2026లో అయినా రెండు దేశాల మధ్య సంబంధాలు మెరుగుపడతాయని అమెరికన్లు కూడా ఆశగా ఉన్నారు. ముఖ్యంగా వీసా వ్యవహారాలపై సరైన నిర్యం తీసుకోకుంటే తక్షణ ఇబ్బందులు తప్పేలా లేవు.

## రాష్ట్రస్థాయి నృత్య పోటీల్లో

# ప్రసంగి డాన్స్ స్టూడియో ఘనవిజయం




కరీంనగర్/జమ్మికుంట/డిసెంబర్ 29/అక్షరం న్యూస్:

మిలీనియం శ్రీనివాస్ డాన్స్ అకాడమీ 25 సంవత్సరాల పూర్తి సందర్భంగా కేఎంఎస్ డాన్స్ స్టూడియో, శుభమస్తు ఈవెంట్స్ ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని కళాభవన్‌లో డిసెంబర్ 28 తేదీల్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి నృత్య పోటీల్లో జమ్మికుంటకు చెందిన ప్రసంగి డాన్స్ స్టూడియో అండ్ ఫిట్‌నెస్ సెంటర్ విద్యార్థులు అసాధారణ ప్రతిభను ప్రదర్శించి పలు బహుమతులు కైవసం చేసుకున్నారు. 7 నుంచి 14 సంవత్సరాల వయస్సు గల జూనియర్ విభాగంలో నిర్వహించిన ఫోక్ డాన్స్ మరియు వెస్ట్రన్ డాన్స్ పోటీల్లో తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన ప్రతిభావంతుల మధ్య ప్రసంగి డాన్స్ స్టూడియో విద్యార్థులు ప్రత్యేక గుర్తింపు పొందడం విశేషం.

### ప్రసంగి డాన్స్ స్టూడియో విద్యార్థుల బహుమతులు:

ప్రకృతి ౦ జూనియర్ సోలో ఫోక్ డాన్స్ విభాగంలో ప్రథమ బహుమతిరసగ్నా టీమ్(అవికా, సుధీక్ష, శ్రీనిధి, ప్రకృతి, లాస్య) ౦ జూనియర్ ఫోక్ గ్రూప్ డాన్స్ విభాగంలో ద్వితీయ బహుమతిలాస్య ౦ జూనియర్ సోలో డాన్స్ విభాగంలో తృతీయ బహుమతివిద్యార్థుల నృత్య ప్రదర్శనల్లో లయ, భావవ్యక్తీకరణ, శరీర నియంత్రణ, వేదికపై ఆత్మవిశ్వాసం స్పష్టంగా కనిపించాయని న్యాయనిర్ణేతలు ప్రశంసించారు. ఈ విజయం ప్రసంగి డాన్స్ స్టూడియోకే కాకుండా జమ్మికుంట పట్టణానికి గర్వకారణంగా నిలిచింది. ఈ విజయాల వెనుక డాన్స్ మాస్టర్ల కృషి, శిక్షణ విధానం కీలకమని పలువురు అభిప్రాయపడ్డారు. చిన్న వయస్సు నుంచే విద్యార్థుల్లో నృత్యంపై ఆసక్తి, క్రమశిక్షణ, పోటీ ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తున్న విధానం ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కాకతీయ రూరల్ డెవలప్‌మెంట్ అథారిటీ (సుడా) చైర్మన్ కొమటిరెడ్డి నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థుల నృత్య ప్రదర్శనలను తిలకించి మంత్రముగ్ధులయ్యారు. జమ్మికుంట నుంచి రాష్ట్రస్థాయికి ఎదిగిన ఈ ప్రతిభ భవిష్యత్తులో జాతీయ స్థాయిలోనూ సత్తా చాటాలని ఆయన ఆకాంక్షిస్తూ విద్యార్థులు, మాస్టర్లను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే హైకోర్టు న్యాయవాది, డాన్స్ మాస్టర్ కట్టా రమేష్, సినిమా కాస్టింగ్ డైరెక్టర్ రామకృష్ణ, న్యాయనిర్ణేత జూపాక ఉమా మహేశ్వర్ తదితరులు ప్రసంగి డాన్స్ స్టూడియో విద్యార్థులు మరియు శిక్షకులను అభినందిస్తూ, మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రసంగి డాన్స్ స్టూడియో అండ్ ఫిట్‌నెస్ సెంటర్ ప్రొప్రైటర్ ఎన్. శ్రీలత, డాన్స్ మాస్టర్లు ప్రసంగి మరియు కే. విశ్వరాజ్ విజేతలను అభినందించారు. ఈ సందర్భంగా ఎన్. శ్రీలత మాట్లాడుతూ, “మన జమ్మికుంటలో ఉన్న ప్రసంగి డాన్స్ స్టూడియోకు జమ్మికుంటతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల చిన్న పిల్లలు, యువత, పెద్దవారు కూడా వచ్చి నృత్యాన్ని అభ్యసించాలి. నృత్యం ద్వారా శారీరక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి” అని జమ్మికుంట మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ద్వారకా తిరుమలలో ఏకాదశి ఏర్పాట్లు

**వేకువజామున 5గంటల నుంచే ఉత్తరద్వార దర్శనం**

ఏలూరు,డిసెంబర్29 ఈనెల 30వ తేదీన ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉదయం 5 గంటల నుంచి ఉత్తర ద్వార దర్శనం ప్రారంభం అవుతుంది. భక్తులు ఉత్తర ద్వారం ద్వారా స్వామి వారి దర్శనాన్ని చేసుకుంటారు.ద్వారకా తిరుమలకు ఈనెల 30వ తేదీన ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులు భారీగా తరలి రానున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. సామాన్య భక్తులతో పాటు వీఐపీలు కూడా వచ్చే అవకాశం ఉందని ఆలయ అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో పోలీసులు కూడా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఏడాది స్వామివారి గిరిప్రదక్షణ, నిజరూప దర్శనంతో పాటు ప్రత్యేక పూజలు జరుగుతాయని ఆలయ అధికారులు పేర్కొన్నారు. స్వామివారి గిరి ప్రదక్షణ ఈనెల 29వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభం కానుంది. ఆలయ మొదటి మెట్టు వద్ద నుంచి ఈ ప్రదక్షణ మొదలుకానుంది. గిరి ప్రదక్షణ ఆలయం నుంచి సుమారు 5 కిలోమీటర్ల దూరం వరకు కొనసాగుతుంది. గిరి ప్రదక్షణ నేపథ్యంలో భక్తులు స్వామి వారి ఆలయం చుట్టూ పాదయాత్ర చేస్తారు. ఆలయంలో స్వామి వారి నిజరూప దర్శనం ఈనెల 29వ తేదీ సాయంత్రం 6 గంటలకు ఉండనుంది. ఈ క్రమంలో భక్తులు స్వామి వారి పూజా అర్చనలో పాల్గొని నిజరూపాన్ని ప్రత్యక్షంగా దర్శించుకునే అవకాశాన్ని ఆలయ అధికారులు కల్పిస్తారు. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

## ముక్కోటి ఏకాదశి అత్యంత పవిత్రం

**వైకుంఠ ద్వారాలు తెరిచి ఉంచే రోజు**

**30న ముక్కోటి ఏకాదశి పర్వదినం**



తిరుమల,డిసెంబర్29 అక్షరం న్యూస్ -

ఏడాదికి 24 ఏకాదశులు వస్తాయి. సూర్యుడు ఉత్తరాయణానికి మారే ముందు వచ్చే ధనుర్మాస శుద్ధ ఏకాదశినే వైకుంఠ ఏకాదశి లేదా ముక్కోటి ఏకాదశి అంటారు. సూర్యుడు ధనుస్సులో ప్రవేశించిన అనంతరం మకర సంక్రమణం వరకు జరిగే 'మార్గం' మధ్య ముక్కోటి ఏకాదశి వస్తుంది. ఈ రోజున వైకుంఠ వాకిళ్లు తెరుచుకొని ఉంటాయని వైష్ణవాలయాలలో గల ఉత్తర ద్వారం దగ్గర భక్తులు తెల్లవారుజామునే భగవద్దర్శనార్థం వేచి ఉంటారు. ఈ రోజు మహావిష్ణువు గరుడ వాహనారూఢుడై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి దిగివచ్చి భక్తులకు దర్శనమిస్తాడు కనుక దీనికి ముక్కోటి ఏకాదశి అనే పేరు వచ్చిందంటారు. ఈ ఒక్క ఏకాదశి మూడు కోట్ల ఏకాదశులతో సమమైన పవిత్రతను సంతరించుకున్నందువల్ల దీన్ని ముక్కోటి ఏకాదశి అంటారని కూడా చెబుతారు. ముక్కోటి ఏకాదశి నాడే హాలాహలం, అమృతం రెండూ పుట్టాయి. ఈ రోజునే శివుడు హాలాహలం మింగాడు. మహాభారత యుద్ధంలో భగవద్గీతను కృష్ణుడు అర్జునునికి ఇదే రోజున ఉపదేశించాడని విశ్వాసం ఉంది.ఈ రోజున వైష్ణవ ఆలయాల్లో ప్రత్యేక పూజలు, హోమాలు, ప్రవచనాలు, ప్రసంగాలు ఉంటాయి. ఈ రోజున ముఖ్యమైనవి ఉపవాసం, జాగరణ. అటు తర్వాత జపం, ధ్యానం.విష్ణుపురాణం ప్రకారం ఇద్దరు రాక్షసులు తనకు వ్యతిరేకంగా ఉన్నా మహావిష్ణువు వారి కోసం తన వైకుంఠ ద్వారాలను తెరిచాడనీ, తమ కథ విని, వైకుంఠ ద్వారం గుండా వస్తున్న విష్ణు స్వరూపాన్ని చూసిన వారికి వైకుంఠం ప్రవేశం కల్పించాలనీ వారు కోరారు. అందుజేతనే ఆ రోజును వైకుంఠ ద్వారాన్ని తలపించే విధంగా వైష్ణవ ఆలయాల్లో ద్వారాలను ఏర్పాటు చేస్తారు. మామూలు రోజుల్లో దేవాలయాల ఉత్తర ద్వారాలు మూసి ఉంచుతారు. కానీ ఈ రోజు భక్తులు ఆ ఉత్తరద్వారం గుండా వెళ్ళి దర్శనం చేసుకొంటారు. తిరుపతిలో కూడా ఈ రోజును వైకుంఠద్వారం పేరిట ఉన్న ప్రత్యేక ద్వారాన్ని తెరిచి ఉంచుతారు. పద్మ పురాణం ప్రకారం విష్ణువునుంచి ఉద్భవించిన శక్తి ముర అనే రాక్షసుడిని సంహరించిన రోజు వైకుంఠ ఏకాదశి. ముర అనే రాక్షసుడి దురాగతాలు భరించలేక దేవతలు విష్ణువు శరణువేడగా ఆయన వాడితో తలపడి వాడిని సంహరించేందుకు ప్రత్యేక అస్త్రం కావాలని గ్రహించి బదరికాశ్రమంలోని హైమావతి గుహలోకి ప్రవేశించాడు. అక్కడ విశ్రమిస్తున్న విష్ణువును ముర సంహరించేందుకు ప్రయత్నించగా ఆయన నుంచి ఒక శక్తి ఉద్భవించి తన కంటి చూపుతో మురను కాల్చి వేసింది. అప్పుడు విష్ణువు సంతసించి ఆమెకు ఏకాదశి అని పేరు పెట్టి వరం

కోరుకోమని చెప్పాడు. ఆ రోజున ఉపవాసం ఉన్న వారి పాపాలను పరిహరించాలని ఆమె కోరింది. ధనుర్మాస శుక్ల ఏకాదశి రోజున ఉపవాసం ఉన్న వారికి వైకుంఠప్రాప్తి కలుగుతుందని విష్ణువు వరమిచ్చాడు. వైకుంఠ ఏకాదశి రోజు ముర బియ్యంలో దాక్కుంటాడని, అందుకే బియ్యంతో చేసిన ఏ పదార్థం తినకుండా ఉండాలని అంటారు. ఈ రోజున ఉపవాసం ఉంటే మిగతా 23 ఏకాదశులు ఉపవాసం ఉన్నట్టే అని విష్ణుపురాణం చెబుతోంది. ముర అంటే తామసిక, రాజసిక గుణాలకు, అరిషడ్వర్గాలకు ప్రతీక. వీటిని ఉపవాస జాగరణల ద్వారా జయిస్తే సత్వ గుణం లభించి తద్వారా ముక్తికి మార్గం ఏర్పడుతుంది. వరి అన్నంలో ముర నివాసం ఉంటాడు కనుక మందబుద్ధిని ఇచ్చిని జాగురూకతను దెబ్బతీస్తాడని అంతరార్థం.ఏకాదశినాడు ఉపవాసం ఉండి, ద్వాదశినాడు అన్న దానం చేస్తారు. ఒకరోజు భోజనం చేయక తరువాతి రోజు చేయడం వలన జిహ్వకు భోజనం రుచి తెలుస్తుంది. గీతోపదేశం జరిగిన రోజు కనుక 'భగవద్గీత' పుస్తకదానం చేస్తారు.

# కన్నుల పండుగగా తెప్పోత్సవ కార్యక్రమం..





**పాల్గొన్న ఎమ్మెల్యే తెల్ల%శీ% వెంకటరావు , జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ , ఎస్పీ రోహిత్ రాజ్ ,టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగాసీతారాములు .**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం / డిసెంబర్ 29 / అక్షరం న్యూస్ -:

భద్రాచలం గోదావరి నదిలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా తెప్పోత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా నేత్ర పర్వంగా నిర్వహించారు . తెప్పోత్సవం కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు తో కలిసి పాల్గొన్న టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు . ఈ సందర్భంగా భద్రాచలం ఎమ్మెల్యే రాష్ట్ర ప్రజలకు ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ , ఎస్పీ రోహిత్ రాజ్ , భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట , ఐటీడీఏ పీవో రాహుల్ , ఏఎస్పి విక్రాంత్ సింగ్ , దేవస్థానం ఈవో దామోదర్ రావు , భద్రాచలం సర్పంచ్ పూనం కృష్ణ దొర , భద్రాచలం గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసరావు తో పాటు జిల్లా అధికారులు పాల్గొన్నారు .





# డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం





**-కరీంనగర్ సీ పీ గౌస్ ఆలాం.**

శంకరపట్నం/ కరీంనగర్/ డిసెంబర్ 29/అక్షరం న్యూస్ :- శంకరపట్నం మండలం కేంద్రంలోని ఆల్ ఫ్రెండ్ నోబెల్ స్కూల్లో పోలీసు వారి ఆధ్వర్యంలో మండల స్థాయిలో వాలీబాల్ టోర్నమెంట్ సోమవారం ఘనంగా ముగిసింది. ఈ పోటీలో మండల పరిధిలోని 16 టీములు పాల్గొన్నవి.వాలీబాల్ టోర్నమెంట్ పోటీలో కేశవపట్నం ప్రథమ స్థానం లో,మొలంగూర్ రెండవ స్థానంలో, తాడికల్ మూడో స్థానంలో గెలుపొందారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ సీ పీ గౌస్ ఆలాం హాజరై క్రీడాకారులను అభినందించి,వారితో కాసేపు సరదాగా వాలీబాల్ ఆడారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కరీంనగర్ సీ పీ గౌస్ ఆలాం మాట్లాడుతూ డ్రగ్స్,గంజాయి రహిత సమాజం నిర్మించడం మనందరి బాధ్యత.జిల్లాను మాదక ద్రవ్యాల రహితంగా మార్చుదామని పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల నివారణకు చట్టాలు కఠినంగా ఉన్నాయని, యంత్రాంగం పక్కా గా అమలు చేస్తుందన్నారు.మత్తుకు అలవాటు పడి విలువైన జీవితాన్ని పాడు చేసుకోవద్దని కోరారు.డ్రగ్స్‌పై పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఉక్కుపాదం మోపుతున్నట్లు తెలిపారు. మత్తు పదార్థాలకు ఎవరూ బానిసలు కావద్దని పిలుపునిచ్చారు.హుజురాబాద్ ఏసీ పీ మాధవి మాట్లాడుతూ ఎవరైనా గంజాయి,డ్రగ్స్ అక్రమ రవాణా,విక్రయం లేదా వినియోగం చేస్తూ



కనిపించినట్లయితే 1908 టోల్ ఫ్రీ నెంబర్ లేదా డయల్ 100 కు వెంటనే సమాచారం అందించాలని కోరారు.సమాచారం ఇచ్చిన వారి వ్యక్తిగత వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రేని ఐపీఎస్ సోహమ్,హుజరాబాద్ రూరల్ సిఐ పులి వెంకట్ గౌడ్, కేశవపట్నం ఎస్ఐ కట్కూరి శేఖర్ రెడ్డి,వివిధ గ్రామాల క్రీడాకారులు, మాజీ, తాజా ప్రజా ప్రతినిధులు, మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నెహ్రూ స్టేడియం కూల్చివేతకు గ్రీన్ సిగ్నల్

అసోం క్రీడా చరిత్రలో ఒక శకం ముగియబోతోంది. దాదాపు 60 ఏళ్ల పాటు ఎన్నో అద్భుత ఘట్టాలకు వేదికగా నిలిచిన గువాహటిలోని నెహ్రూ స్టేడియం త్వరలోనే కనుమరుగు కానుంది. అసోం క్రీడలకు ఒక గుండెలా నిలిచిన ఈ స్టేడియాన్ని పూర్తిగా కూల్చివేసి, దాని స్థానంలో అత్యాధునిక హంగులతో కొత్త స్టేడియాన్ని నిర్మించడానికి ప్రభుత్వం సిద్ధమై ంది. ఈ భారీ మార్పుకు అసోం క్యాబినెట్ తాజాగా ఆమోదం తెలిపింది. పాత జ్ఞాపకాలను చెరిపేసి సరికొత్త ప్రపంచ స్థాయి స్పోర్ట్స్ కాంప్లెక్స్?గా దీన్ని మార్చబోతున్నారు.ప్రస్తుతం ఉన్న పాత నిర్మాణాలను పూర్తిగా తొలగించి, ఫిఫా అలాగే ఒలింపిక్ ప్రమాణాలకు తగ్గట్లుగా ఈ కొత్త స్టేడియాన్ని తీర్చిదిద్దనున్నారు. ఇందుకోసం అసోం ప్రభుత్వం ఏకంగా రూ. 765 కోట్లు కేటాయించింది. ఈ రీడెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ పనులను ప్రముఖ నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టి దక్కించు కుంది. పాత స్టేడియం స్థానంలో ఫుట్ బాల్ గ్రౌండ్, ప్రాక్టీస్ ఫీల్డ్స్, ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్ వంటి ఆధునిక సౌకర్యాలు రాబోతున్నాయి. అయితే కొత్త స్టేడియానికి పేరు మార్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. అసలు ఈ స్టేడియం కథ 1962లో మొదలైంది. 1962 జూలై 16న అప్పటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పేరు మీద దీన్ని ప్రారంభిం చారు. దాదాపు 20 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన ఈ స్టేడి యం అప్పట్లో ఈశాన్య భారతంలోనే అతిపెద్ద ఔట్ డోర్ స్టేడి యంగా పేరు తెచ్చుకుంది. అసోం క్రికెట్ అసోసియేషన్?కు, అక్కడి క్రీడాకారులకు ఇది ఎంతోకాలం ప్రధాన కేంద్రంగా సేవలు అందించింది. రాధా గోవింద బారువా వంటి ప్రముఖులు దీని నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు.క్రికెట్ అభిమానులకు ఈ స్టేడియంతో విడదీయరాని అనుబంధం ఉంది. 1983లో ఇక్కడ భారత్, వెస్టిండీస్ మధ్య తొలి వన్డే మ్యాచ్ జరిగింది. మొత్తంగా 14 అంతర్జాతీయ వన్డేలకు ఈ మైదానం ఆతిథ్యం ఇచ్చింది. సచిన్ తెందూల్కర్, కపిల్ దేవ్, సునీల్ గావస్కర్, వివియన్ రిచర్డ్స్, సౌరభ్ గంగూలీ వంటి దిగ్గజాలు ఇక్కడ ఆడారు. చివరిసారిగా 2010లో భారత్- న్యూజిలాండ్ మధ్య ఇక్కడ మ్యాచ్ జరిగింది. కేవలం క్రికెట్ మాత్రమే కాకుండా ఫుట్ బాల్ చరిత్ర కూడా ఈ స్టేడియానికి ఉంది. కేవలం క్రికెట్, ఫుట్?బాల్ మాత్రమే కాకుండా బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, హాకీ, జూడో వంటి అనేక క్రీడలకు ఇది ప్రధాన వేదికగా నిలిచింది. అసోం స్పోర్టింగ్ లైఫ్?కు ఇది సెంటర్ పాయింట్ అని చెప్పవచ్చు. క్రీడలతో పాటు లతా మంగేష్కర్, మహమ్మద్ రఫీ వంటి గాయకుల కచేరీలు, రాజకీయ సభలు కూడా ఇక్కడ జరిగాయి. గత ఆరు దశాబ్దాలుగా అసోం ప్రజల సామాజిక జీవితంలో ఈ నెహ్రూ స్టేడియం ఒక భాగమైపోయింది.

# ఏఎన్ఎం, ప్రైవేట్ వైద్యుడిపై చర్యలు తీసుకోవాలి

- **అదనపు కలెక్టర్ కు బాధిత కుటుంబం పిర్యాదు.**

పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 29 అక్షరం న్యూస్

ప్రైవేట్ వైద్యుడి సలహాతో కరీంనగర్ లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందినా ఫలితం లేదని, రూ 1లక్ష 40 వేలు ఆసుపత్రి బిల్లు దండుకున్నారని పెద్దపల్లి పట్టణం చందపల్లికి చెందిన బాధితులు నీలారపు సతీష్ రజిత దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు. సతీష్ భార్య రజిత తెలిపిన వివరాల మేరకు పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని చందపల్లికి చెందిన నీలారపు సతీష్ అనే వ్యక్తికి ఈనెల 7న ఇంట్లో విద్యుత్ షాక్ రావడంతో అతని సతీమణి రజిత ఆర్ఎంపి వైద్యునికి సమాచారం అందించారు. ఆర్ఎంపి వైద్యుడు సతీష్ తన భార్య ఏఎన్ఎం శిరీషతో కలిసి నీలారపు సతీష్ ఇంటికి చేరుకొని ఏఎన్ఎం శిరీష ఇంజక్షన్ ఇచ్చారని సదరు బాధితుని భార్య రజిత పేర్కొంది. ఇంజక్షన్ ఇచ్చిన వెంటనే నీలారపు సతీష్ అపస్మారక స్థితిలోకి వెళ్లిపోగా హుటాహుటిన ఆర్ఎంపి వైద్యుడు తమకు కరీంనగర్ లో ప్రైవేటు ఆసుపత్రి ఉందని తెలుపుతూ ఆసుపత్రికి తరలించాడని పేర్కొంది. అక్కడ మూడు రోజులు పరీక్షలు చేసి ఇంటికి పంపించారని, కానీ తన భర్త పక్షవాత ధోరణితో చెయ్యి కాలు పనిచేయకుండా వచ్చాడని సతీష్ భార్య రజిత తెలిపింది. తన భర్త పరిస్థితిని చూసిన నీలారపు రజిత గ్రామస్తులతో కలిసి ఆర్ఎంపి వైద్యుడు సతీష్ ను నిలదీయగా



పోలీస్ స్టేషన్లో తనపై ఫిర్యాదు చేసి బెదిరింపులకు గురి చేశారంటూ వాపోయింది. తన భర్తకు ఇంజక్షన్ వేసి తన అనారోగ్య పరిస్థితికి కారణమైన ఏఎన్ఎం శిరీష, ఆర్ఎంపి వైద్యుడు సతీష్ పై వెంటనే చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ వేణు, జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ లకు ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు అందించారు. ప్రభుత్వ ఏఎన్ఎం అయి ఉండి ఇంజక్షన్ వేయడం సరికాదంటూ, ఆర్ఎంపి వైద్యుడు ఏఎన్ఎంపై తక్షణమే చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని సిఐటియు యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం జ్యోతి డిమాండ్ చేశారు

## బాధిత కుటుంబం కు ఆర్థిక సాయం



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/డిసెంబర్-29(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండలం చీకోడ్ గ్రామానికి చెందిన దోర్నాల సాయిలు (70) శనివారం రోజు రాత్రి వ మృతి చెందడం తో వారిది నిరుపేద కుటుంబం కావున ఆ కుటుంబానికి తదుపరి కార్యక్రమాల నిమిత్తం గ్రామ సర్పంచ్ బొమ్మెన ఆంజనేయులు తన వంతుగా రు 3000 వేలు రూపాయలు ఆర్థికంగా సహాయం తో పాటు కొప్పు లక్ష్మణ్ రు 1000 రూపాయలు 9 వార్డు సభ్యులు గున్నాల వెంకటస్వామి లు ఆర్థికంగా సహాయం అందచేశారు వారి కుటుంబం కు ప్రగాఢ సానుభూతి ని తెలిపారు ఇంకా ఎవరైనా గ్రామస్తులు ఆ నిరుపేద కుటుంబానికి సహాయం చేయడానికి ముందుకు వచ్చి ,ఆ కుటుంబానికి అండగా నిలుస్తారని .. సహాయం చేయాలనుకునే వారు :9177357105 సంప్రదించాలని కోరారు.

## గల్ఫ్ వాపసీలకు పునరావాసం కోసం వినతి పత్రం



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/డిసెంబర్-29(అక్షరం న్యూస్)

గల్ఫ్ దేశాల నుంచి వాపస్ వచ్చిన కార్మికుల పునరావాసం, పునరేకీకరణ గురించి కార్మికశాఖ పక్షాన ఒక కార్యాచరణ తీసుకోవాలని గల్ఫ్ కార్మిక సంఘాల ప్రతినిధుల బృందం సోమవారం హైదరాబాద్ లోని టి. అంజయ్య భవన్ లో, తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ అదనపు కమీషనర్ డా. ఇ. గంగాధర్ కు ఒక వినతిపత్రం సమర్పించారు. ఈ విషయంపై త్వరలో ఒక సమావేశం ఏర్పాటు చేద్దామని ఈ సందర్భంగా డా. గంగాధర్ అన్నారు. ప్రతినిధి బృందంలో మంద భీంరెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి, స్వదేశ్ పరికిపండ్ల, తోట ధర్మేందర్ , రత్నగిరి వంశీ గౌడ్, వసంత్ రెడ్డి, గొల్లపల్లి సత్యం గౌడ్, గజ్జెల అశోక్, బుర్ర తిరుపతి గౌడ్, సయ్యద్ మహబూబ్, చిట్ల మధు, తోట రమేష్, మోత్కూరి నవీన్ గౌడ్, కొక్కుల నవీన్తో పాటు మైగ్రంట్ హెల్ప్ డెస్క్ సిబ్బంది భవాని, భార్గవి, సువర్చల లుపాల్గొన్నారు

## ట్రినిటీ డిగ్రీ పీజీ కాలేజీలో విజయవంతంగా ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహణ




పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 29 అక్షరం న్యూస్‌బీ

పెదపల్లి లోని ట్రినిటీ డిగ్రీ %ఆ% పీజీ కాలేజీలో ప్రతిష్ఠాత్మక సంస్థలతో కలిసి ప్లేస్‌మెంట్ డ్రైవ్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ జాబ్ డ్రైవ్‌లో క్వెస్ కార్ప్, భారత్ బయోటెక్, ఆదర్శ ఆటోమోటివ్, ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, ఐ ప్రాసెస్ వంటి ప్రముఖ కంపెనీలు పాల్గొన్నాయి. ఈ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో 80 మందికి పైగా విద్యార్థులు ఉద్యోగాలు పొందడం విశేషం.ఈ సందర్భంగా ట్రినిటీ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ డైరెక్టర్ డా. దాసరి మమతా రెడ్డి గారు మాట్లాడుతూ, ట్రినిటీ సంస్థల్లో చదువుకున్న ప్రతి విద్యార్థికి ఉద్యోగం కల్పించడం మా బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థులు ఉపాధి అవకాశాలు పొందే విధంగా వారిని నైపుణ్యాలతో తీర్చిదిద్దడంలో ట్రినిటీ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం. నీతా రెడ్డి గారు, వైస్ ప్రిన్సిపాల్ ఎం. రాంచందర్ గారు, అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా గాండ్ల మల్లేశం ఎన్నిక



పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 29 అక్షరం న్యూస్‌బీ

డిసెంబర్ 28, 29 తేదీలలో హైదరాబాద్లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన తెలంగాణ ప్రజా ఫ్రంట్ (%ఖ%) నాలుగవ రాష్ట్ర మహాసభల్లో పెద్దపల్లి జిల్లా బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన గాండ్ల మల్లేశమును రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నుకున్నారు.గాండ్ల మల్లేశం గతంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా పనిచేసి సంస్థ ఎదుగుదలకు,పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా పౌర, ప్రజాస్వామిక హక్కుల ఉద్యమాలలో పాల్గొన్నారు. ఈ కృషిని గుర్తించి రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర కమిటీ కి మల్లేశం కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో సంస్థ తీసుకునే నిర?యాలకు,సంస్థ ఎదుగుదలకు నా వంతు కృషి, పాత్ర పోషిస్తానని ఈ సందర్భంగా మల్లేశం పేర్కొన్నారు.రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికైన గాండ్ల మల్లేశం కు తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుమ్మడి కొమురయ్య, ప్రధాన కార్యదర్శి పులిపాక రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు కే.రాజు , ఎం. అంజన్న , బి.సుధాకర్ అభినందలు, శుభాకాంక్షలు తెలిపారు.

## రోడ్ల పై తిరిగే కేజీ వీల్స్ ట్రాక్టర్ల వాడకం నిషేదం

- **జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**
- **కేజీ వీల్స్ వాహనం వినియోగిస్తే మొదటిసారి 5 వేలు, 2వ సారి 10 వేల రూపాయల జరిమానా**
- **కేజీ వీల్స్ వాడకం నిషేధం పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్- 29 అక్షరం న్యూస్‌బీ

రోడ్ల పై తిరిగే ట్రాక్టర్లు కేజీ వీల్స్ వాడకం నిషేధించామని, ఎవరు కూడా కేజీ వీల్స్ తో ట్రాక్టర్ల ను రోడ్లపై నడపరాదని బిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షబి సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేజీ వీల్స్ ట్రాక్టర్లతో రోడ్లు పై నడపడం వల్ల రోడ్లు శాశ్వతంగా పాడవుతున్నాయని, గుంతలు అధికంగా ఏర్పడటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. రోడ్ల పై కేజీ వీల్స్ వాడకాన్ని పూర్తి స్థాయిలో నిషేధించామని కలెక్టర్ తెలిపారు. రోడ్ల పై కేజీ వీల్స్ ట్రాక్టర్ తో ప్రయాణిస్తూ దొరికితే మొదటిసారి 5000 రూపాయలు, రెండవసారి 10000 రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని, మూడవసారి దొరికితే సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి వాహనం సీజ్ చేయడం జరుగుతుందని, దీని పై రెవెన్యూ, పంచాయతీ రాజ్, వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉంటూ రోడ్ల పైకి వచ్చిన కేజీ వీల్స్ ను వెంటనే జరిమానా విధిస్తూ, సంబంధిత చట్టం కింద కేసులు నమోదు చేయాలని, కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కాల్వ శ్రీరాంపూర్ లో జీవాలకు మందుల పంపిణీ చేసిన సర్పంచ్



కాల్వ శ్రీరాంపూర్/పెద్దపల్లి జిల్లా/డిసెంబర్ 29/అక్షరం న్యూస్:

నట్టల కారణంగా గొర్రెలు ,మేకలు ఎదుర్కొంటున్న నష్టాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం ఉచితంగా మందులు పంపిణీ చేస్తుంది మండల కేంద్రంలో సోమవారం గొర్రెలు, మేకలకు నట్టల నివారణకు స్థానిక సర్పంచ్ బంగారి రమేష్,ఉప సర్పంచ్ గోలి సుధాకర్ మందులు పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ గండు సురేష్, సిబ్బంది రమేష్, వార్డు సభ్యులు అనిత అన్వేష్, కొంతం సంధ్య మధుకర్, కాసు గంటి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## తారుపల్లిలో నట్టల నివారణ మందుల పంపిణీ



కాల్వ శ్రీరాంపూర్/ పెద్దపల్లి జిల్లా/డిసెంబర్ 29/అక్షరం న్యూస్:

మండలంలోని తారుపల్లి గ్రామంలో పశు వైద్యశాఖ ఆధ్వర్యంలో సోమవారం గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు స్థానిక సర్పంచ్ గాజనవేన స్వరూప సదయ్య వేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల విధిగా తమకు చెందిన పశువులకు నట్టల నివారణ మందును వేయించాలని సూచించారు పశువుల్లో నట్టల వల్ల శారీరక బలహీనతతో పాటు ఆకలి మందగించడం వంటి లక్షణాలు ఉంటాయని అన్నారు పశువుల్లో అనారోగ్యాలకు నట్టలు కారణమన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గాజనవేన సదయ్య, స్థానిక సర్పంచ్ గాజనవేన స్వరూప,ఉప సర్పంచ్ స్వామి, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ వెల్దుర్తి అశోక్, గోపాలమిత్ర రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు మూడెత్తుల సదయ్య, ఓ ఎస్ సారయ్య, యాదవ సంఘం సభ్యులు ముప్పే కుమార్, బండ కుమార్, మూడెత్తుల కుమార్, రాజు రాజు శ్రీను, తదితరులు పాల్గొన్నారు

## మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్ వర్క్‌షాప్



పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 29 అక్షరం న్యూస్

మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్ అంశంపై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎం. ఉదయ్ కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ ఇన్‌చార్జ్, ఎక్స్టెన్షన్ సెంటర్, కరీంనగర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉద్యోగాలపై మాత్రమే ఆధారపడకుండా తామే వ్యాపారాలు ప్రారంభించి ఉపాధి అవకాశాలు కల్పించే స్థాయికి ఎదగాలని సూచించారు.ఉద్యమితా స్ఫూర్తి పెంపొందించడం, ఆత్మనిర్భరతా భావనను బలోపేతం చేయడం, నూతన వ్యాపార అవకాశాలపై అవగాహన కల్పించడం వంటి అంశాల్లో ఈ అవేర్‌నెస్ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు. వ్యాపార నైపుణ్యాల అభివృద్ధితో పాటు స్వయం ఉపాధి దిశగా విద్యార్థులను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని వివరించారు.ఈ వర్క్‌షాప్‌లో సీఐటీడీ ఎక్స్టెన్షన్ సెంటర్, కరీంనగర్‌కు చెందిన శ్రీ రామ్మోహన్ రెడ్డి, ఎంఎస్ఎంఈ కరీంనగర్ అసిస్టెంట్ మేనేజర్ శ్రీ రామకృష్ణ? ముఖ్యంగా పాల్గొని విద్యార్థులకు వ్యాపార అవకాశాలపై విలువైన సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఎ. నవీన్ కుమార్, డైరెక్టర్ ఎ. నవత, ప్రిన్సిపల్ డాక్టర్ తొడుపునూరి శ్రీనివాస్, అకౌంట్స్ ఆఫీసర్ పి. పవన్ కుమార్, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ కె. వెంకటేశ్వర్లు, రమ్య, అధ్యాపకులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# యూరియా యాప్ తిప్పలను పరిష్కారం చేయాలి..



- పాత పద్ధతి లో యూరియా సరఫరా చేయాలి..
- ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి..
- తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఎదుట రైతులు నిరసన.

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 29/వైరా (అక్షరం న్యూస్)

ఖమ్మం:- రైతులకు యూరియా కష్టాలు తీర్చేందుకు ప్రభుత్వం యాప్ బుకింగ్ లో ఉన్న ఇబ్బందులు తొలగించడం తోపాటు పాత పద్ధతి లో సొసైటిలు, డీలర్లు వద్ద నుంచి రైతులు నేరుగా యూరియా కొనుగోలు చేసే అవకాశం కూడా కల్పించాలని, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఎదుట రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వం ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ లో నమోదు చేసుకున్న రైతులకు ఎకరాకు అవసరమైన యూరియా ఒకేసారి అందించి మూడు లోపు ఎకరాల ఉంటే రెండు విడతల్లో, మూడు నుంచి ఐదు ఎకరాల విస్తీర్ణంలో సాగు ఉంటే మూడు విడతల్లో ఐదు ఎకరాల పైన ఉన్న రైతులకు నాలుగు విడతల్లో యూరియా సరఫరా చేయడం వల్ల పంటల దిగుబడి పైన తీవ్ర ప్రభావం చూపుతోంది అని అన్నారు. చదువు రాని రైతులు, స్మార్ట్ ఫోన్లు లేని రైతులు చాలా ఇబ్బందులు పడే అవకాశం ఉందని అన్నారు. యూరియా సరఫరా లో పాత పద్ధతి లో సొసైటిలు డీలర్లు వద్ద రైతులు నేరుగా కొనుగోలు చేయుటకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా కాంగ్రెస్ కార్యకర్తలను నామినేట్ చేసే ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు అవసరమైన రుణ సదుపాయం, విత్తనాలు ఎరువులు సరఫరా చేస్తు, ధాన్యం కొనుగోలు చేస్తు రైతులకు విస్తృత సేవలు అందించే సొసైటిలు, డిసిసిబి లకు సభ్యులకు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.



ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డిసిసిబి మాజీ డైరెక్టర్ లు తాతా భాస్కర్ రావు, ఎస్ కె మీరా, వాసిరెడ్డి ప్రసాద్, గోపవరం సొసైటి మాజీ చైర్మన్ కొప్పుల కృష్ణయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మేరుగు సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రా శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు భూక్యా శ్రీనివాసరావు, యనమద్ది రామకృష్ణ, ప్రతిపాటి వెంకటేశ్వరరావు, ఊరిడి సుదర్శన్ రెడ్డి, వడ్లమూడి మధు, మాదపాటి రాజేష్, ఎస్ కె ఇమాం, పదాల నాగేశ్వరరావు, మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలు సకాలంలో పరిష్కరించాలి

- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



రాజన్న సిరిసిల్ల/జిల్లా స్టాపర్ (అక్షరం న్యూస్):

ప్రజావాణి అర్జీలు సకాలంలో పరిష్కరించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సిరిసిల్ల సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి, త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. మొత్తం దరఖాస్తులు 146 వచ్చాయి. రెవెన్యూ శాఖకు సంబంధించి 69, జిల్లా పంచాయతీ అధికారి, గృహ నిర్మాణ శాఖకు 13 చొప్పున, ఉపాధి కల్పన అధికారికి 9, ఎండీ సెస్ 8, జిల్లా సంక్షేమ శాఖ అధికారి, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్లకు 4 చొప్పున, జీజీహెచ్ సూపరింటెండెంట్, డీసీఎస్ఓ, డీఈఓ, నీటి పారుదల శాఖకు 2 చొప్పున, సీపీఓ, డీపీఓ, ఈఈ పీఆర్, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, ఎంపీడీఓ ముస్తాబాద్, వేములవాడ, ఎల్లారెడ్డిపేట, డీఆర్డీఓ, డీఎస్ సీడీఓ, డీటీఓ, డీవైఎస్ఓ, లీడ్ బ్యాంక్ మేనేజర్, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, ఎస్పీ, జడ్పీ ఆఫీస్, ఎస్టీసీకి ఒకటి చొప్పున వచ్చాయి. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ చూపిన విద్యార్థులకు ఇంచార్జి కలెక్టర్ అభినందన



రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్ (అక్షరం న్యూస్):

జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన విద్యార్థులను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అభినందించారు. రాజస్థాన్ లో ఇటీవల జరిగిన 49 వ జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించిన వివిధ జిల్లాల నుండి ఎస్ఏటీజీ రాజన్న సిరిసిల్ల వాలీబాల్ అకాడమీ నుంచి ఐదుగురు పోటీల్లో పాల్గొని, ప్రతిభ చూపారు. జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రదర్శన చేసినందుకు విద్యార్థులను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అభినందించారు. కోచ్ సంపత్ గౌడ్, అసిస్టెంట్ కోచ్ జగన్ మోహన్ జిల్లా యువజన అధికారి రాందాస్ ఉన్నారు.

## సరిపడా యూరియా నిల్వలు లభ్యం ..

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ప్రతి రోజు ఉదయం 6 గంటల నుంచి
- యూరియా పంపిణీ ప్రారంభం..



యూరియా లభ్యతపై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్...

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 29 (అక్షరం న్యూస్)

ఖమ్మం జిల్లాలో సరిపడా యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నెల రోజులకు సంబంధించి 13 వేల 642 మెట్రిక్ టన్నుల యూరియా ఖమ్మం జిల్లాకు అవసరం ఉండగా, మనకు ఇప్పటి వరకు 9 వేల 407 మెట్రిక్ టన్నుల స్టాక్ వచ్చిందని, జిల్లాలో మరో 5 వేల 100 మెట్రిక్ టన్నుల స్టాక్ రిజర్వ్ ఉందని కలెక్టర్ తెలిపారు. యూరియా సరఫరాలో ఎటువంటి కొరత లేదని తెలిపారు. ఖమ్మం జిల్లాలో యూరియా బుకింగ్ యాప్ వచ్చే వరకు ఆఫ్ లైన్ పద్ధతిలో రైతు పట్టాదారు పాస్ పుస్తకం పరిశీలించి యూరియా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రైతులు సాగు చేసే పంట స్వభావం అనుగుణంగా యూరియా సరఫరా చేస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో యూరియాకు ఎటువంటి కొరత లేదని ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి ప్రతి కొనుగోలు కేంద్రం ద్వారా యూరియా అందిస్తున్నామని రైతులు ఆందోళన చెందకుండా అవసరమైన మేర యూరియా కొనుగోలు చేసి తీసుకుని వెళ్లాలని, అధికంగా కొనుగోలు చేసి స్టాక్ పెట్టుకోవద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## దయాకర్ రెడ్డిని కలిసిన ట్రస్మా నేతలు..

- సమస్యల పరిష్కారానికి వినతి..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 29 (అక్షరం న్యూస్)

ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డిని తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) జిల్లా, పాలేరు డివిజన్ నూతన బాధ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో దయాకర్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఇటీవల ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని ఈ సందర్భంగా ఆయనకు పరిచయం చేశారు. అనంతరం పాఠశాలల నిర్వహణలో ఎదురవుతున్న పలు సాంకేతిక ఇబ్బందులు, పెండింగ్‌లో ఉన్న సమస్యలను దయాకర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వీటిని మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూడాలని కోరారు. దీనిపై దయాకర్ రెడ్డి స్పందిస్తూ.. సమస్యలను మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు జి. కాంతారావు, జిల్లా ట్రెజరర్ వై. నరసయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండీ. ఇర్షద్ అహ్మద్, జిల్లా జాయింట్ సెక్రెటరీ బి. నాగార్జున, జిల్లా ఈసీ మెంబర్ కే. నాగేశ్వరరావు పాల్గొన్నారు. పాలేరు డివిజన్ అధ్యక్షులు పొదిల శివకృష్ణ, సెక్రెటరీ బి. శ్రీనివాస్, ట్రెజరర్ కే. సీతారాములు తదితరులు

## అంగన్వాడీ కేంద్రాలను ఉపయోగించుకోవాలి సిరిపురం కేజీ గ్రామ సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాస్...



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 29/ వైరా (అక్షరం న్యూస్)

ఖమ్మం జిల్లా వైరా మండలం కేజీ సిరిపురం గ్రామంలో సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు గ్రామంలో ఉన్న అంగనవాడి కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం శెట్టిపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామములోని చిన్న పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలకు అంగన్వాడీలకు పంపించాలని కోరారు. ప్రభుత్వం చిన్నారులకు ఎదిగేందుకు మంచి పౌష్టిక ఆహారం అందిస్తుందని, వాటితో పిల్లల ఆరోగ్యాలు మెరుగు పరుస్తాయని అన్నారు. అలాగే ప్రభుత్వం విద్యార్థులకు బాలామృతం, యూనిఫామ్ లు అందిస్తుందని ఇట్టి కేంద్రాలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ ప్రజలను కోరారు..

## చింతకాని మండలం లో నూతన ప్రభుత్వ నర్సింగ్ కళాశాల మంజూరు...

- తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి కృతజ్ఞతలు...



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 29 (అక్షరం న్యూస్)


చింతకాని మండలం లో నూతనంగా ప్రభుత్వ నర్సింగ్ కళాశాల స్థాపనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది, ఈ కళాశాల నిర్మాణానికి గాను రూ. 29.00 కోట్ల నిధులను మంజూరు చేయడం జరిగింది. ఈ కళాశాలలో బీ.ఎస్సి (నర్సింగ్) కోర్సు ప్రారంభించి, ప్రతి సంవత్సరం 60 మంది విద్యార్థులకు ప్రవేశాలు కల్పించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు, ఈ నిర్ణయంతో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన వైద్య విద్య అందుబాటులోకి రావడంతో పాటు, చింతకాని మండలం అభివృద్ధికి మరింత ఊతం లభించనుంది. ఈ చారిత్రక నిర్ణయానికి ప్రత్యేక చొరవ తీసుకుని, చింతకాని మండల ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చినతెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కి చింతకాని మండల ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసిన మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ %ు% చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు.

## సంపూర్ణ గ్రామాభివృద్ధికి పాటుపడాలి

- జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) డిసెంబరు 29: ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపి కడియం కావ్య సహకారంతో సంపూర్ణ గ్రామాభివృద్ధికి పంచాయతీ పాలకవర్గం అంకిత భావంతో కృషి చేయాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు అన్నారు. మండలంలోని కుర్చపల్లి గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గం ప్రమాణస్వీకార కార్యక్రమం పంచాయతీ కార్యాలయం ఆవరణలో సోమవారం జరిగింది. కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబుతో పాటు కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. అంతకు ముందు సర్పంచ్ జైకాస్ రాజు, ఉప సర్పంచ్ గా చెరుకు రాములుతో పాటు వార్డు సభ్యుల చేత స్పెషల్ ఆఫీసర్ ఎస్.ఆసిఫా ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు వట్టిపల్లి రవిందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ దేవేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాంజ్యోతి, వార్డు సభ్యులు నారగోని లలిత, మినుకూరి జలంధర్ రెడ్డి, పార్నంది సరిత, పులిగిల్ల రాజు, చాతరబోయిన రజిత, నరేష్, మమత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలి..

- నేలపట్ల ప్రజాప్రతినిధులకు తుంబూరు దయాకర్‌రెడ్డి దిశానిర్దేశం..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 29 (అక్షరం న్యూస్)

ఖమ్మం : ప్రజలు అప్పగించిన బాధ్యతను విస్మరించకుండా, గ్రామాభివృద్ధే పరమావధిగా నూతన ప్రజాప్రతినిధులు పనిచేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్‌ఛార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి సూచించారు. ఆదివారం ఖమ్మంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో కూసుమంచి మండలం నేలపట్ల గ్రామానికి చెందిన నూతన ప్రజాప్రతినిధులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో ఘన విజయం సాధించిన సర్పంచ్ నూకల శోభన్‌బాబు, ఉపసర్పంచ్ తుడుం శ్రీనివాసరావు, వార్డు సభ్యురాలు దుంపల వసంతకు దయాకర్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ను శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలు ముగిశాయని, ఇకపై గ్రామంలోని ప్రతి గడపకూ ప్రభుత్వ ఫలాలు అందేలా చూడాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. మంత్రి పొంగులేటి సహకారంతో నేలపట్లకు ప్రత్యేక నిధులు మంజూరు చేయించి, గ్రామాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దండ్యాల లక్ష్మణరావు, మాజీ సర్పంచ్ పాలకుర్తి వీరబాబు, నాయకులు జాల శోభన్‌బాబు, వార నాగరాజు, పాలపాటి కాంతారావు, తుడుం క్రాంతికుమార్, నూకల పూర్ణచంద్రరావు, తుడుం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌ఎంపీ వైద్యుడి నిర్లక్ష్యంతో వ్యక్తి మృతి



రాజన్న సిరిసిల్ల/ తంగళ్ళపల్లి (అక్షరం న్యూస్):

తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ హమీద్ (47), తండ్రి ఇస్మాయిల్, శుక్రవారం ఉదయం అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తేసోమవారం ఉదయం సుమారు 08:30 గంటల సమయంలో మహమ్మద్ హమీద్‌కు ఛాతిలో మంటగా ఉందని కుటుంబ సభ్యులకు తెలిపాడు. దీంతో అతడిని సమీపంలోని బద్దెనపల్లి గ్రామంలో ఉన్న ఆర్.ఎం.పి డాక్టర్ మచ్చ పర్శరాములు వద్దకు చికిత్స కోసం తీసుకెళ్లారు.డాక్టర్ పరీక్షించిన అనంతరం రెండు ఇంజక్షన్లు ఇవ్వగా, ఐదు నిమిషాల్లోనే హమీద్ అక్కడికక్కడే స్పృహ తప్పి పడిపోయాడని కుటుంబ సభ్యులు తెలిపారు. వెంటనే అతడిని సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడి వైద్యులు పరిశీలించి హమీద్ అప్పటికే మృతి చెందినట్లు ప్రకటించారు. ఈ ఘటనపై మృతుడి భార్య శాబేర తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. డాక్టర్ నిర్లక్ష్యమే తన భర్త మృతికి కారణమని ఆమె దరఖాస్తులో పేర్కొన్నారు. బంధువుల ఫిర్యాదుఆధారంగా పోలీసులు డాక్టర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. పూర్తి వివరాలు దర్యాప్తులో తేలాల్సి ఉందని పోలీసులు వెల్లడించారు.

## చిగురుమామిడి ఎస్సైగా పృథ్వీధర్ గౌడ్ బాధ్యతలు స్వీకరణ




కరీంనగర్ /చిగురుమామిడి/డిసెంబర్ 29 (అక్షరం న్యూస్)

చిగురు మామిడి మండల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా దూలం పృధ్వీధర్ గౌడ్ సోమవారం రోజు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం అక్రమ మద్యం, తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీస్ సిబ్బంది నూతన ఎస్సై కి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ ఇదివరకు పనిచేసిన ఎస్సై ఆర్ సాయి కృష్ణ మానకొండూర్ కు బదిలీ అయ్యారు.

## మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల

- డిసెంబర్ 31 నుంచి పోలింగ్ ప్రారంభం

జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి కీలక ప్రకటన విడుదల చేసింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 243-%ఖ, 243గ్రూ%, తెలంగాణ మున్సిపాలిటీస్ చట్టం%-%2019 మరియు సంబంధిత నిబంధనల ప్రకారం మున్సిపల్ ఎన్నికల పోలింగ్ తేదీలను ఖరారు చేసినట్లు కమిషన్ వెల్లడించింది.

ఈ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితా తయారీ, పునర్వ్యవస్థీకరణ, పోలింగ్ నిర్వహణ, ఓటర్ల జాబితా ప్రచురణ వంటి అంశాలకు సంబంధించిన పూర్తి షెడ్యూల్‌ను ప్రకటించింది.ఎన్నికల షెడ్యూల్ ముఖ్యాంశాలు:మున్సిపల్ పరిధుల వారీగా పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు: డిసెంబర్ 31, 2025రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ పోలింగ్ స్టేషన్ల పునర్వ్యవస్థీకరణ: డిసెంబర్ 31, 2025మున్సిపల్ పోలింగ్ స్టేషన్ల తుది ప్రచురణ: డిసెంబర్ 31, 2025మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ (కొన్ని ప్రాంతాల్లో): జనవరి 1, 2026ఓటర్ల జాబితాల ముసాయిదా ప్రచురణ: జనవరి 6, 2026జిల్లా స్థాయి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం: జనవరి 6, 2026మున్సిపల్ ఓటర్ల తుది జాబితా ప్రచురణ:జనవరి 10, 2026ఈ ప్రక్రియ అంతటా ఫోటోతో కూడిన ఓటర్ల జాబితాలు (%ఫ్లాష్ట్రశీశీ జుశ్రీవఞశీతుశ్రీ =శీశ్రీశ్రీం%) సిద్ధం చేయనున్నట్లు ఎన్నికల కమిషన్ తెలిపింది. ప్రజాస్వామ్య పద్ధతిలో స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు స్పష్టం చేసింది.మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కావడంతో రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ వాతావరణం వేడెక్కనుంది .

# పంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన వారికి సన్మానం



రాజన్న

రాజన్న సిరిసిల్ల/ ముస్తాబాద్/డిసెంబర్-29(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండలం గన్నేవాని పల్లి, తుర్కపల్లి మొట్టయి పల్లి గ్రామల నుండి నూతనంగా గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచ్ రేసు రఘు తూర్కపల్లి ఉపసర్పంచ్ గూడెపు వెంకటేష్,మొట్టయి పల్లి ఉప సర్పంచ్ పల్లె ఆనంద్, వార్డు సభ్యులు అంకని సాయి కుమార్,ఎర్పుల సాయితేజ,బోడెల్లి పద్మ - మైసయ్య,మచ్చ శిరీష - సుమన్, నగునూరి సత్యాలక్షి - చందు,శివ్వని వివేక్ మన సిరిసిల్ల నియోజకవర్గ ఎం ఎల్ ఏ కేటీఆర్ నూతనంగా ఎన్నుకోబడిన పాలకవర్గ నికి శాల్వాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియచేసారు, . ఈ కార్యక్రమం లో బీ ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు



బొంపెల్లి సురేందర్ రావు,మండల సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజి రెడ్డి, సీనియర్ నాయకులు అక్కరాజు శ్రీనివాస్, బీ ఆర్ ఎస్వి మండల అధ్యక్షులు ఎండి నవాజ్, బీ ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జవ్వాజి బాలకృష్ణ,గుంటుకు శ్రీకాంత్, సీనియర్ నాయకులు కాశోల్లా దుర్గప్రసాద్, నగునూరి దుర్గాప్రసాద్, అంకని రంజిత్, రొడ్డ దేవదాస్, కాశోల్లా సాయిప్రసాద్, జెల్ల భూమయ్య, జోగెల్లి రాజానర్సు జెల్ల రాజు, సోషల్ మీడియా వారియర్ పరిధిపేట వెంకటేష్,కడమంచి దేవేందర్,పల్లె రంజిత్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మొఘ గ్రామంలో ఇందిరమ్మ చీరలు పంపిణి



మద్నూర్ / డిసెంబర్ 29 (అక్షరం న్యూస్ - ఆఫ్సర్)

డోంగ్లీ మండలం మొఘ గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ బస్వంత్ హల్లె, ఉప సర్పంచ్ బాబు పటేల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్ ఆధ్వర్యంలో మహిళలకు ఇందిరమ్మ చిరాలు పంపిణి చేశారు. వైస్ చైర్మన్ పరమేష్ పటేల్ మాట్లాడుతూ రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఆలోచన అనీ తెలిపారు . దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నామని చెప్పారు. మహిళా సంఘాల సభ్యులకే కాకుండా అర్హులైన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర అందించాలని ఈ సందర్భంగా అధికారులను సీఎం ఆదేశించారు. మహిళా సంఘాల్లో చేరేలా మహిళలను ప్రోత్సహించాలని సూచించారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మికాంతారావు గారి ఆదేశాల మేరకు మొఘ గ్రామంలో ఇందిరమ్మ చీరలు మద్నూర్ ఏ.ఎమ్.సి వైస్ చైర్మన్ పరమేష్ పటేల్ గారు, మొఘ గ్రామ సర్పంచ్ బస్వంత్ హల్లే, ఉప సర్పంచ్ బాబు పటేల్, సంగ్రామ్ పటేల్, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కన్నాయిపల్లి గ్రామాభివృద్ధికి సహకరించాలని వినతి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)డిసెంబరు 29:

మండలంలోని కన్నాయిపల్లి గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరుతూ కాంగ్రెస్ యువజన నాయకుడు లోనే శ్రావణ్ కుమార్ ఐకెపి ఏపిఎం ఎల్లస్వామితో కలిసి డీఆర్డీవో వసంత, ఏపిడి నూరొద్దీన్ కు సోమవారంవినతి పత్రం అందజేశారు. గ్రామంలో మహిళ కమ్యూనిటీ హాల్ తో పాటు గ్రామ పంచాయతీ కార్యాలయం నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.




## ఎన్టిపిసి టౌన్షిప్ లో ముగిసిన ఉల్లాసమేళా




జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ దీప్తి మహిళా సమితి ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా టౌన్షిప్ లోని మహాత్మా గాంధీ స్టేడియంలో జరుగుతున్న ఉల్లాస్ మేళ సోమవారం రాత్రి ముగిసింది. ముగింపు కార్యక్రమానికి రామగుండం ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు రాఖీ సమంత సింగరేణి ఆర్ జీవన్ జనరల్ మేనేజర్ డి లలిత్ కుమార్ హాజరయ్యారు. స్థానిక పాఠశాలల విద్యార్థిని విద్యార్థులతో సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి. పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ జరిగిన ఈ మేళా లో స్టాల్స్ క్రీడలు అందరినీ ఆకట్టుకున్నాయి. రంగురంగుల విద్యుత్ దీపాల కాంతిలో మేళ అందరిని ఆకట్టుకున్నది. కాగా 30వ తారీకు కూడా ఇదే స్థలంలో జ్యోతిక రిక్రియేషన్ క్లబ్ పెద్ద ఎత్తున బై బై మేళ నిర్వహిస్తున్నారు.

## పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర శస్త్రచికిత్సతో మహిళ ప్రాణాలు కాపాడిన వైద్యులు

- అభినందించిన సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్



పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 29 అక్షరం న్యూస్‌బీ

పెద్దపల్లి జిల్లా రంగంపల్లి గ్రామానికి చెందిన 35 సంవత్సరాల మహిళ తీవ్ర కడుపు నొప్పితో పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు. వైద్యులు నిర్వహించిన స్కానింగ్‌లో గర్భసంచి పక్కన ఉన్న ఫెలోపియన్ ట్యూబ్‌లో గర్భం ఏర్పడి అది పగిలిపోవడంతో కడుపులో తీవ్ర రక్తస్రావం జరిగినట్లు గుర్తించారు. ఈ పరిస్థితితో రోగిణి ప్రాణాపాయ స్థితిలోకి చేరుకున్నారు.ఈ అత్యవసర పరిస్థితిని గమనించిన గైనకాలజిస్ట్ డాక్టర్ శ్రీ నయన వెంటనే స్పందించి, అత్యవసర శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. సకాలంలో ఆపరేషన్ చేయడం ద్వారా రోగిణి ప్రాణాలు రక్షించబడ్డాయి.ఈ శస్త్రచికిత్సలో పాల్గొన్న వైద్యుల బృందం డాక్టర్ శ్రీ నయన, డాక్టర్ రామం మరియు ఆపరేషన్ థియేటర్ సిబ్బందిని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా డాక్టర్ కె. శ్రీధర్ మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల క్లిష్టమైన, అత్యవసర శస్త్రచికిత్సలు నిపుణ వైద్యుల చేత నిర్వహించబడుతున్నాయని తెలిపారు. ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న నాణ్యమైన వైద్య సేవలను వినియోగించుకోవాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

## ఎన్టిపిసి గుర్తింపు యూనియన్ బి ఎం ఎస్ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టిపిసి జ్యోతి నగర్ పర్మనెంట్ టౌన్షిప్ లోని బిఎంఎస్ గుర్తింపు యూనియన్ కార్యాలయంలో సోమవారం రాత్రి ఎన్ టి పి సి కార్మిక సంఘం అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. యూనియన్ కార్యదర్శి ఎన్ సాగర్ రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డికి శాలువా కప్పి సన్మానించారు. గుర్తింపు యూనియన్ బి ఎం ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ అనుబంధ ఎన్టిపిసి కార్మిక సంఘం నాయకులు చల్ల సత్యనారాయణ రెడ్డి రంజిత్ పోగుల స్వామి మహేష్ బాలయ్య కందుల సత్యనారాయణ చింతకారి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు

## 8 పాఠశాలలకు స్వచ్ఛ పాఠశాల అవార్డు ప్రధానం

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి



పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ -29 అక్షరం న్యూస్

జిల్లాలోని ఎనిమిది పాఠశాలలకు స్వచ్ఛ పాఠశాలల అవార్డు ప్రధానం చేయడం జరిగిందని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు.సోమవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో తన చాంబర్ లో స్వచ్ఛత అంశంలో ఉత్తమ పనితీరు కనబరిచిన 8 పాఠశాలలకు జిల్లాస్థాయి అవార్డులను, ప్రశంస పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు స్వచ్ఛ పాఠశాల కార్యక్రమం కింద 6 ముఖ్ అంశాలలో స్వీయ మదింపు (%ావశ్రీట =్ఖఅస్త్ర% ) నిర్వహించుకున్నాయని కలెక్టర్ తెలిపారు. అనంతరం సంబంధిత మార్గదర్శకాలకు అనుగుణంగా పాఠశాలలను బయటి వారి నుంచి తనిఖీ చేయించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన 8 పాఠశాలలకు జిల్లా స్థాయి స్వచ్ఛ పాఠశాల అవార్డులు ప్రధానం చేయడం జరిగిందని అన్నారు. త్రాగునీటి వసతి, మరుగుదొడ్లు మూత్రశాలల నిర్వహణ, విద్యార్థులకు చేతులు పడుకోవడానికి సౌకర్యాలు, పాఠశాల పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పై విద్యార్థుల ప్రవర్తన అవగాహన, మిషన్ లైఫ్ కార్యక్రమాలు ( ఏకో క్లబ్ గ్రీన్ క్లబ్బు మొక్కల పెంపకం ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన) ఇటువంటి అంశాలను పరిశీలించి స్వచ్ఛ పాఠశాలలను ఎంపిక చేసామని అన్నారు. స్వచ్ఛ పాఠశాల ఎంపిక కార్యక్రమం ద్వారా పాఠశాలలో హైజిన్ ఆరోగ్యం పర్యావరణ పరిరక్షణపై అవగాహన మరింత మెరుగుపడిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీ.ఈ.వో శారద, %ూమీా ణతీ.%పి.యం. షేక్,%జమీా% కవిత,సంబంధిత ప్రధానోపాధ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం....



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

లిపుస్తె, మట్టెలు కేవలం స్వర్ణకారులు మాత్రమే తయారుచేసి విక్రయించేలా అలాగే 50 సంవత్సరాలు పైబడిన స్వర్ణకారులకు పెన్షన్ అమలు చేసేలా ప్రభుత్వం జీవో జారీ చేయాలని అసెంబ్లీలో ప్రస్తావించిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ చిత్రపటానికి రామగుండం కార్పొరేషన్ ఏరియా స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక స్వతంత్ర చౌక్ లో క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రామగుండం కార్పొరేషన్ ఏరియా స్వర్ణకార సంఘం అధ్యక్షులు కొండపర్తి నరహరి మాట్లాడుతూ కార్పొరేట్ జ్యువెలరీ షాపుల మూలంగా పనులు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్వర్ణకారుల గురించి ఈరోజు జరిగిన అసెంబ్లీ సమావేశాలలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ మాట్లాడడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు రంగు శ్రీనివాస్, రామగుండం కార్పోరేషన్ ఏరియా స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి కట్ట నగేష్ కుమార్, కోశాధికారి కట్టా శ్రీధరాచారి, నాయకులు శ్రీరామోజు సత్యనారాయణ, శ్రీరామోజు జగన్, గాలిపెల్లి రమేష్, బొజ్జ పురుషోత్తం, గడ్డం వెంకటేశ్వర్లు, కందుకూరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సరిపడా యూరియా నిల్వలు...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- జిల్లా వద్ద అందుబాటులో 10 వేల 131 మెట్రిక్ టన్నులో యూరియా స్టాక్
- యూరియా కొరత ఉంది అనే దుష్ప్రచారాలను రైతులు నమ్మవద్దు
- యూరియా స్టాక్ పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి ప్రతినిధి, డిసెంబర్-29 అక్షరం న్యూస్బీ

సాగు చేసే రైతులకు సరిపడా యూరియా స్టాక్ జిల్లాలో అందుబాటులో ఉందని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.యాసంగి సీజన్ లో సాగు విస్తీర్ణం , రైతుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని 38 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటుందని ప్రణాళికలు తయారు తయారు చేసామని, జిల్లాకు ఇప్పటివరకు 15 వేల 162 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ వచ్చిందని కలెక్టర్ తెలిపారు. రైతులకు సకాలంలో యూరియా పంపిణీ చేసేందుకు అన్ని మండలాల్లో సమగ్ర చర్యలు చేపట్టామని, మార్క్ ఫెడ్ ద్వారా యూరియా నిల్వలను ప్యాక్స్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు),



ఏ.ఆర్.ఎస్.కే (వ్యవసాయ రైతు సేవా కేంద్రాలు), డి.సీ.ఎం (జిల్లా కోపెరేటివ్మార్కెటింగ్సొసైటీస్) , ఎఫ్.పి.ఓ (రైతు ఉత్పత్తి దారుల సంస్థలు)లకు అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు.ప్రస్తుతం మన పెద్దపల్లి జిల్లాలో 10 వేల 131 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని తెలిపారు. జిల్లాలోని రైతులు యూరియాను ముందస్తుగా ఫర్టిలైజర్ బుకింగ్ అప్ ద్వారా బుక్ చేసుకొని , ప్రశాంతంగా విడతల వారీగా మీకు అవసరమైన యూరియా బస్తాలు పొందవచ్చని తెలిపారు ప్రతి మండలంలో సొసైటీలు, ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా నిల్వలను అందుబాటులో ఉంచడమే కాకుండా, సకాలంలో సరఫరా కొనసాగించేందుకు జిల్లా యంత్రాగం కూడా తరచుగా జిల్లాకు యూరియా కేటాయింపుల కోసం వ్యవసాయ శాఖా డైరెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని అన్నారు.యూరియా పంపిణీ సంబంధిత అంశాలలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, జిల్లా యంత్రాగం, జిల్లా వ్యవసాయశాఖ యూరియా సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తోందని, ఎటువంటి సమస్యలు ఉన్నా, మీ మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కోమళ్ళ లో నట్టల నివారణ మందుల పంపిణీ



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), డిసెంబరు 29:

మండలంలోని కోమల్ల గ్రామంలో గొర్రెలు, మేకలకు పశు వైద్యాధికారిఎస్. ఆసిఫా సోమవారం నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గొర్రెలు, మేకల పెంపకం దారులు తప్పనిసరిగా జీవాలకు నట్టల నివారణ మందులను వేయించాలని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వల్లాల అశోకు, ఉప సర్పంచ్ నర్ర అశోకు, పశు వైద్య సిబ్బంది శేషమ్మ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇనాని సెట్ సేవాలు మరువ లేనివి సర్పంచ్ ఉష సంతోష్ మేస్త్రి



మద్నూర్ /డిసెంబర్ 29 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

కామారెడ్డి జిల్లా రాష్ట్ర సరిహద్దు వెనుకబడిన ఉమ్మడి మద్నూర్, డోంగ్లీ మండలాలకు విద్యా, వైద్యం కోసం పునాది వేసిన ఇనాని కుటుంబ సభ్యుల యొక్క సేవాలు మరువలేనివి అనీ సర్పంచ్ ఉష సంతోష్ మేస్త్రి తెలిపారు. సోమవారం రోజున సెట్ వేణుగోపాల్ ఇనాని 3వ వర్ధంతి సందర్భంగా గాంధీ చౌక్ లో అయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించడం జరిగింది. మాజీ ఎంపీపీ ప్రజ్ఞ కుమార్, సర్పంచ్ ఉష మేస్త్రి మాట్లాడుతూ వెనుకబడిన మండలానికి విద్యా పరంగా, ఆరోగ్య పరంగా ఇనాని సెట్ కుటుంబాలు మద్నూర్ కేంద్రంలోని గురుకుల విద్యాలయం కొరకు రోడ్డుకు ఉన్నటువంటి 5 ఎకరాలు, అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాల కొరకు 2 ఎకరాల భూమి, ప్రభుత్వ ఆసుపత్రి కొరకు 7 ఎకరాల భూధానం చేసిన గొప్ప కుటుంబం ఇనాని సెట్ కుటుంబం అనీ తెలిపారు. మద్నూర్ గ్రామ అభివృద్ధి కోసం, విద్యా, వైద్యం కోసం ఇచ్చిన సహాకారం మద్నూర్ ఉమ్మడి మండలాల ప్రజలు మార్వాలేరని తెలిపారు. విద్యా, వైద్యం ద్వారా మండలాలకు చెందిన ప్రజలకు ఎంతగానో ఉపయోగంలోకి రావడం తో పాటు అనేక కుటుంబాల పిల్లలు ఈ విద్యాలయాలలో చదివి ఉన్నత స్థానాలు సాధించడం తో పాటు వారి యొక్క భవిష్యత్తు ఉజ్వలంగా మారడం జరిగిందని తెలిపారు. ఇనాని సెట్ కుటుంబ సభ్యులు ప్రతి సంవత్సరం 15 ఆగస్టు, 26 జనవరి కు వచ్చి వేడుకలలో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. మద్నూర్ అభివృద్ధి కోసం విద్యా పరంగా మరిన్ని విద్యాలయాలు మంజూరు కావడం తో వారి స్ఫూర్తితో వారి సహాకారం అందిస్తారని తెలిపారు. ఇనాని సెట్ కుటుంబాలకు ఉమ్మడి మండలాల ప్రజలు ఎప్పటికైనా రుణ పడి ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమం లో మద్నూర్ యువకులు, రాజకీయ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బుక్, పెన్, పెన్సిల్ లతో నూతన సంవత్సర శుభాకాంక్షలు.... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- బోకేలు, శాలువాలకు బదులుగా నోట్ బుక్స్, పెన్స్, పెన్సిల్స్ తీసుకుని రావాలి..



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 29( అక్షరం న్యూస్)

బుక్స్, పెన్స్, పెన్సిల్స్ లతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఖమ్మం జిల్లా కలెక్టర్ కు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చే అధికారులు, ప్రభుత్వ సిబ్బంది, ఇతర ప్రజా ప్రతినిధులు ప్రజలు బోకేలు, శాలువాలకు బదులుగా నోట్ బుక్స్, పెన్స్, పెన్సిల్స్ తీసుకుని రావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గురుకులాల్లో ప్రవేశాలకు కామన్ ఎంట్రన్స్ టెస్ట్ కు దరఖాస్తులు ఆహ్వానం..

- 2026 జనవరి 21 లోగా దరఖాస్తు చేసుకోవాలి..
- 2026 ఫిబ్రవరి 22న ప్రవేశ పరీక్ష నిర్వహణ..
- గురుకులాల ఉమ్మడి ప్రవేశ పరీక్ష ప్రకటన గోడపత్రికను ఆవిష్కరించిన అదనపు కలెక్టర్లు..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 29 (అక్షరం న్యూస్)

గురుకులాల్లో ప్రవేశాలకు కామన్ ఎంట్రన్స్ టెస్ట్ కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని 2026 జనవరి 21 లోగా దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు.కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్లు, గురుకులాల ఉమ్మడి ప్రవేశ పరీక్ష ప్రకటన గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్లు మాట్లాడుతూలి ఎస్సీ, ఎస్టీ , బీసీ, జనరల్ గురుకుల బాలికల, బాలుర పాఠశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి, 6 నుంచి 9వ తరగతులలో (ఇంగ్లీష్ మీడియం) ఖాళీ సీట్లలో ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు.ఆసక్తి గలవారు 2026 జనవరి 21 లోపు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 22న ఉంటుందని, వివరాలకు ను పరిశీలించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్ష రైనా, డీఆర్డిఓ సన్యాసయ్య, సోషల్ వెల్ఫేర్ డిసిఓ జ్యోతి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యువకుడి హఠాత్ మరణం రెండు గ్రామాల్లో విషాదఛాయలు

- జ్వరంతో ఆసుపత్రికి అంబులెన్స్‌లోనే ప్రాణాలు విడిచిన చింటూ

కరీంనగర్/హుజురాబాద్/డిసెంబర్ 29/అక్షరం న్యూస్: హుజురాబాద్ మండలం ఇందిరానగర్ శాలపల్లి , సైదాపూర్ మండలం అమ్మనగుర్తి (గుండ్లపల్లి) గ్రామాల్లో చింటూ అనే యువకుడు మృతి చెందడంతో రెండు గ్రామాల్లో వి షా ద ఛా య లు అలుముకున్నాయి..వివరాల్లోకి వెళితే, గత కొన్ని రోజులుగా చరణ్ తీవ్రమైన జ్వరంతో అనారోగ్యానికి గురయ్యాడు. ఆరోగ్యం క్షీణించడంతో కుటుంబ సభ్యులు వెంటనే హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షలు నిర్వహించి పరిస్థితి విషమంగా ఉందని నిర్ధారించారు. మెరుగైన చికిత్స కోసం వరంగల్‌లోని ఎం.జి.ఎం



ఆసుపత్రికి తరలించాలని సూచించడంతో అంబులెన్స్‌లో తీసుకువెళ్తుండగా, మార్గమధ్యలోనే చరణ్ ప్రాణాలు విడిచాడు.ఈ ఘటనతో చరణ్ సొంత గ్రామమైన అమ్మనగూర్తి (గుండ్లపల్లి) లోనూ, ప్రస్తుతం నివాసం ఉంటున్న శలపల్లి ఇందిరానగర్ గ్రామంలోనూ విషాదఛాయలు అలుముకున్నాయి. యువకుడి మరణ వార్త విన్న వెంటనే పెద్ద సంఖ్యలో గ్రామస్తులు తరలివచ్చి, కుటుంబాన్ని ఓదార్చారు. తోటి స్నేహితులు కన్నీరు మున్నీరుగా విలపిస్తూ, తమ స్నేహితుడి జ్ఞాపకాలను తలుచుకుంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.యువ వయసులోనే చరణ్ మృతి చెందడం రెండు గ్రామాలకు తీరని లోటుగా మారింది. అతని మంచితనం, స్నేహభావం, సేవా మనసు ఎప్పటికీ గుర్తుండిపోతాయని గ్రామ పెద్దలు భావోద్వేగంగా తెలిపారు.ఈ విషాద ఘటనతో గ్రామాల్లో నిశ్శబ్దం నెలకొని, ప్రతి ఇంటా చరణ్ మృతి పట్ల చర్చ జరుగుతోంది.ఒక యువ ప్రాణం ఆగిపోవడంతో%ొ%రెండు గ్రామాల గుండెలు బరువెక్కాయి.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609